# చైతన్యం


సంకల్ప బలం

సామాజిక విలువల మాసపత్రిక

మే 2024

రు. 20/-






GENERAL ELECTIONS

2024

@airnewsalerts newsona







# ఎన్నికల యుద్ధ భేరి


రాయి బరేలీ నుంచి కూడా
రాహుల్
పోటీ
948 × 533


హైదరాబాద్ నుంచి
మాధవీలత పోటీ
take on Owaisi in Hyderabad




# చైతన్యం

సంకల్ప బలం

సామాజిక విలువల మాస పత్రిక

మే 2024



వ్యవస్థాపక సంపాదకురాలు

**తీగవరపు శాంతి**



సంపుటి -13 సంచిక - 8


## ఈ సంచికలో....


| | |
|---|---|
| సంపాదకీయం | 4 |
| బ్రహ్మ ఖండం | 7 |
| పరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలు | 9 |
| వార్తా విశేషాలు | 16 |
| సంభాషణ సంస్కృతం | 29 |
| భావోద్వేగాలను అదుపులో ..... | 33 |
| మహాభారతంలో కుంతి | 36 |
| మాతృదేవో భవ | 41 |
| తొంభైలు దాటి | 43 |
| మన తెలుగు భాష | 47 |
| గళ్ళనుడి కట్టు | 49 |



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

## 2024 భారత్ లో ఎన్నికల కురుక్షేత్ర సంగ్రామం

### 18 వ లోక్ సభ ఎన్నికల షెడ్యూల్

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో 18 వ భారత ఎన్నికల షెడ్యూల్ ను భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రకటించింది. 17వ లోక్ సభ పదవీకాలం 2024 జూన్ 16న ముగియ- నుంది. కావున 2024 సార్వత్రిక ఎన్నికలు ఏడు దశల్లో ఏప్రిల్ 19 నుండి ప్రారంభమై జూన్ 1 వరకు కొనసా- గుతాయని ఎన్నికల కమిషన్ తెలియజేసింది. దేశంలో మొత్తం ఓటర్లు 97 కోట్ల మంది ఉన్నారు. 55 లక్షల ఈవీఎంలు సిద్ధం చేశామని, 10 లక్షల 50 వేల పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని చెప్పారు. కోటిన్నర మంది సిబ్బంది ఎన్నికల నిధుల్లో పాల్గొంటారని వెల్లడించారు.

ఇందులో పురుష ఓటర్లు -- 49. 7 కోట్లు

మహిళా ఓటర్లు --- 47. 1 కోట్లు

మొదటి సారిగా తమ ఓటు హక్కును వినియోగించుకునే వారు ---1.8 కోటి

85 ఏళ్ళు దాటిన వారు 82 లక్షల మంది

ట్రాన్స్ జెండర్స్ --- 48 వేల మంది

యంగ్ ఓటర్లు ---19. 74 కోట్లు

వంద సంవత్సరాలు దాటిన వారు 2. 18 లక్షల మంది

సర్వీస్ ఓటర్లు 19. లక్షల మంది

దివ్యాంగ ఓటర్లు 88. 4 లక్షల మంది.

ఈ ఎన్నికల్లో నోటిఫికేషన్ వెలువడగానే దేశవ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు కానుంది. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు ఎన్నికల కోడ్ తప్పనిసరి. అన్ని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం నుంచి వివిధ రాజకీయ పార్టీల, అభ్యర్థులు, ఓటర్లకు నియమ నిబంధనలు ఉంటాయి.

ఎన్నికల కోడ్ నిబంధనలు, సూచనలు:

ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాని, ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోలు ఉండకూడదు. ప్రభుత్వ భవనాలు, ఆస్తుల వద్ద రాజకీయ నేతల పోస్టర్లు, కటౌట్ లు, హోర్డింగ్ లు, పోస్టర్లు, వాల్ పోస్టర్లు తొలగించాలి. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రహదారులు, బస్సులు, విద్యుత్ స్తంభాలు, మున్సిపల్ కార్యాలయాల స్థలాలలో ప్రకటనలు హోర్డింగ్ లు ఉండకూడదు. ప్రభుత్వ అధికారిక వెబ్ సైట్ నుంచి మంత్రులు, ప్రజా ప్రతిని- ధుల ఫోటోలు తొలగించాలి. ప్రభుత్వ అధికార వాహనాల వినియోగం నిలిపి వేయాలి. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే అధికారులు, సిబ్బంది బదిలీలపై పూర్తిగా నిషేధం ఉంటుంది. మంత్రులు, రాజకీయ నేతలతో అధికారుల వీడియో కాన్ఫరెన్స్ లు ఉండవు. లబ్దిదారులకు ఇచ్చే పత్రాలపై ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోలు ఉండకూడదు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ఎన్నికల్లో ప్రచారం చేయకూడదు. కులాల, వర్గాల ఆధారంగా ఓటు అడగకూడదు.

పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ప్రచారం నిషిద్ధం ఓటింగ్ కు 48 గంటల ముందు ఎన్నికల ప్రచారం, బహిరంగ సభలపై నిషేధ ముంటుంది. ర్యాలీలు, సమావేశాలు ముందస్తు సమాచారాన్ని పోలీ- సులకు ఇవ్వాలి. లౌడ్ స్పీకర్ వినియోగించడానికి అనుమతి తీసుకోవాలి. రాజకీయ పార్టీలు తమ అభ్య- ర్థులు, ఏజెంట్లకు గుర్తింపు కార్డులు జారీ చేయాలి. ఎన్నికల విధుల్లో ఉండే అభ్యర్థులతో సహకరించాలి. ఓటర్లకు ఇచ్చే స్లిప్పులు సాధారణ కాగితంపై ఉండాలి. ఏ విధమైన పార్టీ గుర్తులు, అభ్యర్థి పేరు, పార్టీ పేరు ఉండకూడదు. ఓటింగ్ కు 48 గంటల ముందు మద్యంపై నిషేధం ఉంటుంది.

### 106 అసెంబ్లీ సెగ్మెంట్లలో 6 గంటల వరకు పోలింగ్

తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల్లో పోలింగ్ సమయాన్ని మరో గంట పాటు పొడిగిస్తూ కేంద్ర ఎన్ని-

కల సంఘం (ఈసీ) ఉత్తర్వులు జారీ చేసింది . రాష్ట్రంలో ఈ నెల 13 వ తేదీన పోలింగ్ జరగనున్న 17 నియోజకవర్గాల పరిధిలో 119 అసెంబ్లీ సిగ్మెంట్లు ఉన్నాయి. వీటిలో 6 నియోజకవర్గాల పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ కు బుధవారం ఈసీ ఉత్తర్వులు జారీ చేసింది. తొలుత జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకే నిర్వహించాలి. కాగా తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించిన ఆదిలాబాద్, పెద్ద పల్లి ,మహబూబ్ బాద్, వరంగల్, ఖమ్మం లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని 13 అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ నిర్వహిస్తారు. ఆయా స్థానాల్లో సమయాల్లో ఎలాంటి మార్పు చేయనప్పటికీ, మిగిలిన అన్నిటిలోను ఈసీ సమయాన్ని పొడిగించింది.

### 9 లోగా సంపూర్ణంగా రైతు భరోసా

రైతు భరోసా నిధులు జమ చేయలేదని కెసిఆర్, హరీష్ రావు అంటున్నారు. డిసెంబర్ లో జమ చేయడం మొదలు పెట్టి, 69 లక్షల మంది రైతులకు గాను ఇప్పటి వరకు 65 లక్షల మందికి అందిచ్చాం. మిగిలిన 4 లక్షల మంది ఖాతాల్లోకి 9 వ తేదీ లోపు జమ చేస్తాం అని సికింద్రాబాద్ లోని సీతాఫల్ మండి , ముషీరాబాద్ రోడ్ షోలు, కార్నర్ మీటింగ్ లలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

### ఏపీలో చంద్రబాబు ... కేంద్రంలో మోదీ వస్తే రెండేళ్లలో పోలవరం పూర్తి--- అమిత్ షా

ఆంధ్రప్రదేశ్ గుండాగిరీ ని అంతం చేసేందుకే తెదేపా జనసేన తో కలిసి కూటమిగా ఏర్పడ్డామని, భాజపా అగ్రనేత, కేంద్రమంత్రి అమిత్ షా అన్నారు. అవినీతి వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించుతామని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మవరంలో మాజీ మంత్రి సునీత తో పాటు కూటమి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

### యువరాజును (రాహుల్ ను ఉద్దేశిస్తూ ) భారత ప్రధానిని చేయాలని దాయాది తహతహ.---- ప్రధాని మోదీ

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పాకిస్థాన్ మాజీ మంత్రి ప్రశంశలు కురిపించడం చర్చనీయాంశమైంది. దీనిపై భాజపా నేతలు తీవ్రంగా విమర్శలు గుప్పించారు. నరేంద్ర మోడీ స్పందిస్తూ, హస్తం పార్టీపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ యువరాజు కోసం పాక్ నేతలు ప్రార్ధిస్తున్నారని, వారి మధ్య బంధం ఉందన్నది తేటతెల్లమైంది అన్నారు.

### మూడో దశపై సర్వత్రా ఆసక్తి

### 10 స్థానాలకు 7న పోలింగ్ ( ఆగ్రా, హథరస్ నుంచి వీరేంద్ర దేవ్ )

యాదవుల కోటలో మహా సంగ్రామానికి సర్వం సిద్ధమైంది. ఓబీసీ లు ( యాదవులు ఎక్కువ ) అధికంగా ఉండే ఉత్తర ప్రదేశ్ లోని 10 లోక్ సభ నియోజక వర్గాలకు మే 7వ తేదీన పోలింగ్ జరగనుంది. తొలి రెండు విడతల్లో ముస్లింలు, జాట్ లు అధికంగా ఉండే నియోజక వర్గాల్లో ఇప్పటికే పోలింగ్ పూర్తయింది .దీంతో అందరి దృష్టి ఒకప్పటి సమాజ్ వాదీ పార్టీ కంచుకోటలాగా నియోజక వర్గాలపై పడింది. ఈ ప్రాంతంలో ఓబీసీ లోని యాదవులు, లోధ్ లు, కచ్చిలు -- శాక్యలు-- మురావ్ లు అధికంగా ఉంటారు. వీరే ఇక్కడి ఎన్నికలకు ప్రభావితం చేస్తారు. కొన్ని ప్రాంతాల్లో ముస్లింలు, జాట్ లు ప్రభావం చూపుతారు. గత రెండు ఎన్నికల్లో మోడీ ప్రభావమే అధికంగా కనిపించింది. 2014 లో ఈ పదింటిలో 7 సీట్లను గెలుచుకున్న భాజపా 2019 లో 8 గెలుచుకుని సత్తా చాటింది. మిగిలిన సీట్లను సమాజ్ వాదీ దక్కించుకుంది.

కేంద్రంలో అధికారం చేపట్టాలంటే ముఖ్యమైన రాష్ట్రాల్లో ఆధిక్యం సాధించాల్సి ఉంటుంది . దేశంలోనే అత్యధిక స్థానాలున్న ఉత్తర ప్రదేశ్ తో పాటు బీహార్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ లే దాదాపుగా విజేతను తేలుస్తాయి. ఉత్తర ప్రదేశ్ ను పక్కన పెడితే, 25 శాతం సీట్లున్న మిగిలిన 3 రాష్ట్రాల్లో ఏ పార్టీకి మొగ్గు ఉంటుందనేది చెప్పడం కష్టం.

## కీలక నేతలకు అగ్నిపరీక్ష

దేశ వ్యాప్తంగా ఈ నెల 7న 93 స్థానాలకు ఎన్నికలు జరగనుండగా వాటిలో 9 నియోజకవర్గాల్లో ఆయా పార్టీల్లోని అగ్ర నేతలు పోటీలో ఉన్నారు. మూడో విడత బరిలో కొందరికి కష్టం, కొందరికి సులభం. వారిలో ఒకరిద్దరు మినహా మిగిలిన వారి స్థానాల్లో గట్టి పోటీ నెలకొంది. మధ్య ప్రదేశ్ ముఖ్య మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ 20 ఏళ్ల తరువాత లోక్ సభ ఎన్నికల బరిలో దిగుతున్నారు. భాజపాకు కంచుకోట అయిన 'విదిశ' లో ఆయన పోటీ చేస్తున్నారు. దిగ్విజయ్ సింగ్ తన సొంత గడ్డ రాజ్ గడ్ నుంచి, గుజరాత్ లోని గాంధీ నగర్ నుంచి మరోసారి పోటీ చేస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఇప్పటికే భాజపా నుంచి మూడు సార్లు గెలిచిన ప్రహ్లాద్ జోషి నాలుగోసారి, కర్ణాటక ధార్వాడ రాజ కుటుంబం నుంచి వచ్చి, రాజ కుటుంబం పట్టును నిలుపుకోవాలని కాంగ్రెస్ నుంచి భాజపా అభ్యర్థిగా వచ్చిన జ్యోతిరాదిత్య సింధియా, మహారాష్ట్ర నుంచి సుప్రియా సూలే, ఉత్తర ప్రదేశ్ లో అఖిలేశ్ కుటుంబానికి కంచుకోట అయిన మైన్ పురీ డింపుల్ యాదవ్, అస్సాంలో ధుబ్రి నుంచి ఆల్ ఇండియా యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ అధ్యక్షుడు బద్రుద్దీన్ అజ్మల్, గోవా లోని ప్రముఖ పారిశ్రామిక కుటుంబం నుంచి వచ్చిన పల్లవి డెంపో, దక్షిణ గోవా నియోజకవ-ర్గం నుంచి పోటీ చేస్తున్నారు.

### కాంగ్రెస్ కంచుకోట రాయ్ బరేలీ లో హోరా హోరీ--- రాహుల్ వర్సెస్ దినేశ్

తాత, నానమ్మ, అమ్మ పోటీ చేసిన రాయ్ బరేలీ బరిలో రాహుల్ గాంధీ

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 2004 నుంచి వరుసగా మూడుసార్లు తాను ప్రాతినిధ్యం వహించిన అమేథీ సీటును కాదని ఇప్పుడు రాయబరేలీ ని ఎంచుకోవడంతో అందరి దృష్టి ఆ నియోజకవర్గం పైకి మళ్ళింది. దేశానికి స్వాతంయం వచ్చాక జరిగిన తొలి రెండు సార్వత్రిక ఎన్నికల్లో ఆయన తాత ఫిరోజ్ గాంధీ ( మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ భర్త ) ఈ స్థానం నుంచి రెండు సార్లు నెగ్గారు. తరువాత ఇం-దిరాగాంధీ మూడు సార్లు, సోనియా గాంధీ నాలుగు సార్లు ప్రాతినిధ్యం వహించారు. ఇలా కంచుకోటగా మార్చిన రాయ్ బరేలీలో ఇప్పుడు రాహుల్ గాంధీ అడుగు పెట్టారు.

### పంజాబ్ రాష్ట్రంలో లోక్ సభ బరిలో 12 మంది ఎమ్మెల్యేలు -- గెలిస్తే మరల ఎన్నికలు

లోక్ సభ ఎన్నికలు ముగియగానే ... పంజాబ్ రాష్ట్రంలో మరోసారి ఎన్నికల సమరం వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే ఎక్కువ మంది ఎమ్మెల్యేలు లోక్ సభ ఎన్నికల బరిలోకి దిగడమే ఇందుకు కారణం. వీరు విజయం సాధిస్తే ఆయా అసెంబ్లీ స్థానాల్లో ఆరు నెలల్లో ఉప ఎన్నికలు వస్తాయి.

### మండుటెండల్లో బహిరంగ సభలు --- ప్రజలు మల మల

అధికారాన్ని ఎలాగైనా చేజిక్కించుకోవడం ముఖ్యమని వేడి ఘాల్పుల్లో, మండుటెండల్లో నిర్వహించే సభల్లో పార్టీలన్నీ ఒకరిమీద మరొకరు అస్త్రాలు దుయ్యబడుతూ, మరో పక్క వరాలు కురిపిస్తూ ఉంటే, ఆ వేడి గాలులు, మండుటెండల్లో ప్రజలు వినీ వినక ప్రజలు పడే అవస్థలు ఇన్నీ అన్నీ కావు .ఎప్పుడు ఎన్ని-కలు అయిపోతాయా? అని ప్రజలు కుడా ఎదురు చూస్తునారు. ఈ అవస్థలు పడుతున్న ప్రజలకు ఎవరికీ , ఏ గుర్తుకి ఓటు వెయ్యాలో తెలుసుకుంటున్నారా? అనేది కూడా ముఖ్యంగా గమనించాలి. వారి ఓటును సద్వినియోగ పరుచుకునేటట్లు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ప్రజలందరూ తమ ఓటును ఎవరికి వేద్దాము, అనుకుంటున్నారో , వారి గుర్తు కూడా జాగ్రత్తగా గమనించి, పవిత్రమైన మీ ఓటును సద్వినియోగం చేసుకుంటారు కదూ! పవిత్రమైన తమ ఓటును అందరూ వెయ్యాలని, వృధా చేసుకోవద్దని మీ చైతన్యం సంకల్పబలం కోరుకుంటోంది.

**సర్వేజనా: సుఖినోభవంతు**

తీగవరపు శాంతి

# బ్రహ్మఖండం



డా.పోచనపెద్ది వెంకట మురళీ కృష్ణ

వేదవ్యాస మహర్షి రచించిన అష్టాదశ పురాణాలలో స్కాంద పురాణం ఒకటి. ఎనభైఎనిమిది వేల ఒక వంద శ్లోకములతో కూడిన ఈ పురాణం పురాణాలలోకెల్లా అతి పెద్దది.

ఈ పురాణం మహేశ్వర, వైష్ణవ, బ్రహ్మ, కాశీ, అవంత్య, నగర మరియు ప్రభాస అనే ఏడు (7) ఖండాలుగా విభజింపబడింది. అందులో మూడవ భాగమైన 'బ్రహ్మ ఖండం' మూడు ఉపఖండాలుగా విభజింపబడింది.

ఇదివరలో మన చైతన్యం సంకల్పబలం పత్రికా పాఠకులకు 'కాశీ ఖండం' అందించిన ప్రముఖ రచయిత శ్రీ పోచనపెద్ది వేంకట మురళీకృష్ణ గారు ఇప్పుడు 'బ్రహ్మఖండం' సమర్పిస్తున్నారు.

పాఠకులు ఈ పురాణ పఠన సదవకాశాన్ని వినియోగించుకుని ఆ పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నాము.

-ఎడిటర్

## 9వ అధ్యాయం

## వేతాల తీర్థ ప్రశంస--2

గోవిందస్వామి పెద్దకొడుకు కోసం విచారిస్తూ,చిన్న కొడుకు అశోక దత్తుని, భార్యను తీసుకొని ప్రయాణం చేస్తూ ఒకచోట కూర్చుని విచారిస్తున్నారు. "సముద్ర దత్తుడనే" వ్యాపారి అటువైపు వచ్చి, వారి విచారానికి కారణం తెలుసుకొని, తన ఇంటికి తీసుకు వెళ్ళాడు. వారిమీద నమ్మకం కుదిరి, తన ధనానికి రక్షకునిగా నియమించాచాడు. అశోక దత్తుడు శస్త్రములు, శాస్త్రాలలో నిష్ణాతుడు అయ్యాడు. మంచి పేరు సంపాదించుకున్నాడు.

ఒకరోజున " ప్రతాప మకుటుడు" అను రాజు అశోక దత్తుని సభకు పిలిచి " ఈ మల్లుని జయించు"

అని ఆదేశించాడు. అశోకదత్తుడు మల్లుని మల్లయుద్ధంలో జయించాడు.ప్రతాపమకుటుడు అనేక గ్రామాలు,ధనాన్ని ఇచ్చి, తనదగ్గర నియ మించాడు.ఒకరోజున రాజు, అశోక దత్తుడు సాయం కాలం విహారానికి బయలు దేరారు. కొంచెం దూరం వెళ్ళాక వారికి దూరంగా మాటలు వినబడ్డాయి. " రాజా! నేను చిన్న తప్పు చేసాను. దండనాధులు నన్ను శూలమందు ఉంచారు. దాహంగా ఉంది మంచి నీళ్ళు ఇవ్వు" అని ఏడుపు వినబడింది. రాజు అశోకదత్తుకు మంచి నీళ్ళు ఇచ్చి రమ్మనమనిపంపించాడు. ఆశోకదత్తుడు ఆ శబ్దం వచ్చినవైపు బయలుదేరాడు. శ్మశానంలో శూలానికి గుచ్చబడి ఉన్న పురుషుని చూసాడు. అతని క్రింద ఒక స్త్రీ ఉంది. దత్తుడు అక్కడకు వెళ్ళి, "నీవు ఎవరు? ఎందుకు ఏడుస్తున్నావు?" అని అడిగాడు.

"ఇతడు నా భర్త. శూలానికి గుచ్చారు. దాహంతో బాధపడుతున్నాడు. నాభర్తకు నీళ్ళు అందివ్వడానికి అందటం లేదు" అని ఆ స్త్రీ బాధపడుతోంది. అశోకదత్తుడు దయతో ఆమెను ఎత్తుకొన్నాడు. కొంత సమయానికి పైనుండి రక్తపు బొట్లు పడుతునాయి. అశోకదత్తుడు తల పైకి ఎత్తి చూసాడు. ఆమె శూలంపై ఉన్న వాడిని తినేస్తోంది. వెంటనే ఆ బ్రాహ్మణుడు ఆమె పాదాలు గట్టిగా పట్టుకొన్నాడు. ఆమె విడిపించుకొని పారి పోయింది. అశోకదత్తుని చేతిలో ఆమె కాలిపట్టా ఉండిపోయింది. ఆ నూపురంలో వజ్రాలు పొదిగి ఉన్నాయి. అశోక దత్తుడు ఆనూపురం రాజుకు ఇచ్చాడు. రాజు అశోక దత్తుని ధైర్యాన్ని నిజాయితీని మెచ్చుకొని, తన కూతురైన "మదన లేఖను" ఇచ్చి వివాహం చేసాడు.

ఒకరోజున రాజు " ఈ నూపురంతో సమానమైనది మరొకటి ఎలా లభిస్తుంది" అని ఆలోచిస్తున్నాడు. ఈ విషయం తెలుసుకొని అశోక దత్తుడు రెండవ నూపురాన్ని సంపాదించడానికి తిరిగి శ్మశానానికి బయలు దేరాడు. అక్కడ మంత్ర శక్తితో రాక్షసులను ఆహ్వానించాడు. వారికి మాంసం ఆశ చూపించాడు. ఆ రాక్షసి అక్కడికి వచ్చింది. ఆమెను బ్రాహ్మణుడు గుర్తు పట్టాడు. " నా దగ్గర నీ నూపురం ఉండిపోయింది. ఆ నూపురం మా రాజుగారికి బాగా నచ్చింది. రెండవ నూపురం నాకు ఇచ్చినట్లయిన మా రాజుగారికి బహుమతిగా ఇస్తాను" అని అశోకదత్తుడు చెప్పగానే, ఆమె సంతోషంతో రెండవ నూపురాన్ని తీసి ఇచ్చింది. తన కూతురైన విద్యుత్ ప్రభను అశోకదత్తునకు ఇచ్చి వివాహం చేసింది.ఆ సమయంలో బంగారు పుష్పాన్ని కూడా ఇచ్చింది. ఆశోకదత్తుడు ఆ నూపురాన్ని రాజుకు ఇచ్చాడు. రెండవ నూపురం దొరికి నందుకు రాజు చాల ఆనందించాడు. ఒకరోజున అశోకదత్తుడు విద్యుత్ప్రభని పిలిచి " ఇటువంటి బంగారు పుష్పాలు ఎక్కడ లభిస్తాయి" అని అడిగాడు. " కపోట విస్ఫోటుడు" అను రాక్షస రాజు ఉన్నాడు. అతనికి బంగారు పుష్పాలుగల సరస్సు ఉంది. ఆ సరస్సునుండి మా అమ్మ ఈ బంగారు పుష్పాన్ని తీసుకు వచ్చింది" అని విద్యుత్ప్రభ చెప్పింది. అశోకదత్తుడు ఆ సరస్సు దగ్గరకు వచ్చాడు. ఆ బ్రాహ్మణుడు బంగారు పుష్పాలు కోస్తూ ఉండగా రాక్షసులు వచ్చి అడ్డుకొన్నారు. అశోకదత్తుడు వారినందరిని సంహరించాడు. కపోటవిస్ఫోటుడు ఆ బ్రాహ్మణుని సంహరించడానికి వచ్చాడు. అక్కడికి " మహాతేజుడు" అను విద్యాధరుడు వచ్చాడు. ఆ విద్యాధరుని చూడగానే అశోకదత్తునికి శాపవిమోచనం కలిగింది. విద్యాధరుడు అయ్యాడు. " సుకర్ణా! ఇతడు నీ అన్న. గాలవ మహర్షి శాపం వలన ఇతడు రాక్షసుడు అయ్యాడు. " అని విద్యాధరపతి చెప్పగానే సుకర్ణుడు " మా అన్నకి శాప విమోచనం ఎలా కలుగుతుంది? " అని అడిగాడు. " సుకర్ణా! ఇక్కడకు దగ్గరలో చక్ర తీర్థం ఉంది. మీ అన్న ఆ తీర్థం లో స్నానం చేస్తే శాప విమోచనం కలుగుతుంది," అని విద్యాధరపతి చెప్పాడు. సుకర్ణుడు తన అన్న అయిన కపోటవిస్ఫోటనుని తీసుకొని చక్రతీర్థం వచ్చాడు. " అన్నా! ఈ తీర్థంలో స్నానం చేయి నీ రాక్షసరూపం పోతుంది " అని చెప్పాడు. ఇంతలో గాలి వేగానికి తీర్థంలోని నీటి తుంపరులు ఆ రాక్షసుని మీద పడ్డాయి. వెంటనే అతడు మనుష్య రూపాన్ని పొందాడు.ఆనందంతో అతడు చక్రతీర్థంలో స్నానం చేసాడు. అతడు దివ్య రూపాన్ని పొందాడు. ఇద్దరు దివ్య విమానాన్ని ఎక్కి, స్వర్గానికి వెళ్ళి పోయారు. ఆనాటినుండి ఆ తీర్థాన్ని వేతాల వరద తీర్థము అని పిలుస్తున్నారు.ఈ తీర్థంలో స్నానం చేసిన వారు జీవన్ముక్తులు అవుతారు. ఇంతకంటె పుణ్యప్రదమైన తీర్థంమరొకటి లేదు. ఇక్కడ పితరులుకు పిండ ప్రదానం చేయాలి. ఈ అధ్యాయాన్ని చదివిన,విన్నా, వారు ముక్తి పొందుతారు.

స్కాందపురాణంలోని బ్రహ్మ ఖండంలోని సేతుమహాత్మ్యంలో "వేతాల వరద తీర్థ ప్రశంస" అను తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.

# పరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలు



## రెండవది - మల్లికార్జున జ్యోతిర్లింగము
## (శ్రీశైలం `ఆంధ్ర ప్రదేశ్)

డా॥కె.రామానందం

**శ్రీశైల సంగే విబుధాతి సంగే తులాద్రి తుంగేపి ముధా వసంతం।**
**శమర్జునం మల్లిక పూర్వమేకం నమామి సంసార సముద్ర సేతుమ్॥**

శ్రీశైలములో దేవతలందరూ కలిసి ఉన్న చోట తులాద్రి శిఖరముపై సంతోషముగా నివసిస్తున్న వాడు సంసారమనే సముద్రానికి వారధి వంటి వాడు అయిన మల్లికార్జునునికి నమస్కరిస్తున్నాను.

ద్వాదశ జ్యోతిర్లింగాలలో అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన అటు పురాణ ప్రసిద్ధిని ఇటు చారిత్రక ప్రశస్తినీ అందుకున్న శైవ క్షేత్రం. శ్రీశైలంలోకి అడుగు పెట్టగానే అనేకప్రశ్నలుముప్పిరిగొంటాయి. ఆధునిక వాహన వసతి సౌకర్యం లేని కాలంలో క్రూర జంతువులు బారిన పడకుండా దట్టమైన అడవుల్ని దాటుకుంటూ, ఎత్తైన కొండలు, గుట్టల వెంబడి, పరవళ్ళు తొక్కే కృష్ణానదిని దర్శించి వేలాది మంది భక్తులు ఎలా వచ్చేరా అనే ప్రశ్న అడుగడుగునా వెంటాడుతుంది.

చారిత్రక సాక్ష్యాలననుసరించి దాదాపు రెండువేల సంవత్సరాలుగా ప్రపంచానికి తన



ఉనికిని చాటుకుంటున్న శ్రీశైల క్షేత్రాన్ని అల్లమ ప్రభు సందర్శించి, భ్రమరాంబా, మలికార్జులను సేవించి వివిధ నిర్మాణాలు కావించి, దానాలు చేసిన వారిలో శాతవాహన, ఇక్ష్వాకు, పల్లవ, కాదంబ, విష్ణుకుండిన, చాణుక్య, కాకతీయ, రెడ్డి, వెలమ, విజయనగర రాజవంశాలకు చెందిన రాజులూ, చక్రవర్తులూ ఉన్నారు. ఇంకా ఎందరెందరో మహా శివ భక్తులు, యోగులు, యోగినిలు, కవులు ఈ దివ్య క్షేత్రమును దర్శించి పునీతులయ్యారు.

మత్స్య, అగ్ని, వాయు తదితర పురాణాలలో కథా సరిత్సాగరంలో, వసుబంధుడి వాసవదత్తలో, మహాభారతంలో, భవబంతి రచించిన మాలతీ మాధవంలో,



హర్షవర్ధనుడి రత్నావళిలో శ్రీశైల ప్రస్తావన కనిపిస్తుంది. స్కాంద పురాణంలోని సనత్కుమార సంహితలో శ్రీశైల ఖండం అనే ఇరవైరెండు అధ్యాయాల రచన ఈ క్షేత్ర మహత్యాన్ని విస్తృతంగా వివరిస్తుంది. జైన, బౌద్ధ వాఙ్మయాలతో సహా అనేక ప్రాచీన రచనలు, శాసనాలు, శ్రీపర్వతం, శ్రీగిరి, శ్రీనగరి, సిరిగిరి మొదలైన పేర్లతో ప్రస్తావించబడిన శ్రీశైల క్షేత్రం మహిమనూ, పౌరాణికతనూ వివరిస్తూ శ్రీశైల ఖండం ఈ క్షేత్రాన్ని భూ కైలాసంగా వర్ణించింది. ఏ సౌకర్యం లేని రోజుల్లో ఇందరు భక్తులు, ఇన్ని వైపుల నుంచి శ్రీశైలానికి రావడానికి కొన్ని కొండ గుర్తులే ఆధారం. శ్రీశైలానికి నాలుగు ప్రధాన ద్వారాలను, నాలుగు ఉపద్వారాలను స్థల పురాణాలు పేర్కొన్నాయి. అవి ప్రకాశం జిల్లాలోని 'త్రిపురాంతకం' తూర్పు ద్వారం గాను, కడప జిల్లాలోని 'శిద్ధవటం' దక్షిణ ద్వారం గాను, మహబూబ్‌నగర్ జిల్లాలోని 'అలంపురం' పశ్చిమ ద్వారం గాను, 'ఉమామహేశ్వరం' ఉత్తర ద్వారం గాను పురాణాలు చెబుతున్నాయి. ఇంతేకాక నాలుగు మూలలా నాలుగు ఉపద్వారాలు చెప్పబడినాయి. అవి పుష్పగిరి క్షేత్రం (ఆగ్నేయ ద్వారం), సోమశిల క్షేత్రం (నైరుతి ద్వారం), సంగమేశ్వర క్షేత్రం (వాయువ్య ద్వారం) ఏలేశ్వర క్షేత్రం (ఈశాన్య ద్వారం). సంగమేశ్వర ద్వారం మరియు ఏలేశ్వర ద్వారం శ్రీశైల ప్రాజెక్టు వల్ల ముంపుకు గురవడం వల్ల వాటిని పునర్నిర్మింపబడ్డాయి. బహుళ సంఖ్యలో నేడు కారులలోనూ, బస్సులలోనూ, ఘాట్‌రోడ్లపై పయనించి శ్రీశైలాన్ని చేరుకుంటున్నారు. ఈ మహా క్షేత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా ఆత్మకూరు తాలూకాలోని నల్లమల అడవులలోని పర్వత శ్రేణుల నడుమ ఉత్తర వాహినిగా, పాతాళ గంగ పేరుతో ప్రవహిస్తున్న కృష్ణానదికి కుడి వైపు నుండి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రధాన పట్టణాల నుండి బస్సు సౌకర్యం లభించుచున్నది. విజయవాడ నుంచి 260 కి.మీ దూరంలోనూ, కర్నూలు నుంచి 178 కి.మీ దూరంలో ఉంది. తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ నుండి 232 కి.మీ దూరంలో ఉంది. సముద్ర మట్టానికి దాదాపు 1500 అడుగుల ఎత్తున ఉంది. ఎందరో భక్తుల పాలిట కొంగుబంగారమై, కల్పవృక్షమై విరాజిల్లుతూ ఉన్న శ్రీశైలంలో కాలు మోపితే చాలు. సర్వ యజ్ఞాలు చేసిన పుణ్యం, సర్వ తీర్థాలు

దర్శించిన ఫలం లభిస్తాయి. అందుచేతనే ఈ మహిమాన్విత శ్రీశైల క్షేత్రాన్ని దర్శించాలని, స్వామివారిని సేవించాలని భక్తులు తహతహలాడుతూ ఉంటారు.

మల్లికార్జున ఆలయం: ప్రధాన దేవాలయమైన మల్లికార్జున దేవాలయం ప్రహరీ గోడ 20 అడుగుల ఎత్తు ఉంటుంది. మరియు 2121 అడుగుల పొడవు ఉన్న ప్రాకారాన్ని విజయనగర రాజులు నిర్మించారు. ఆలయానికి నాలుగు దిక్కులా నాలుగు గోపురాలున్నాయి. వీటిలో దక్షిణ గోపురాన్ని విజయనగర రాజైన రెండవ హరిహర రాయలు, తూర్పు గోపురాన్ని శ్రీకృష్ణదేవరాయలు, ఉత్తర గోపురాన్ని చత్రపతి శివాజీ కట్టించారు. పడమటి గోపురాన్ని శ్రీశైలం దేవస్థానం నిర్మింప జేసింది. ఆలయ ప్రాంగణం 2,79,300 చ॥అ॥లు సువిశాల ప్రదేశం. ఎటు చూసినా కాకతీయ, విజయనగర శిల్ప నిర్మాణ రీతులతో మండపాలతో ఉన్న ఆలయ ప్రాంగణంలోకి అడుగుపెట్టగానే మనల్ని ఉక్కిరి బిక్కిరి చేసి అలౌకిక వాతావరణంలోకి తీసుకుపోతుంది.

స్వామివారి ఆలయం పూర్వాభిముఖంగా ఉన్నది. గర్భాలయం



చాలా చిన్నది. జ్యోతిర్లింగం కూడా చాలా చిన్నదే. మూర్తి చిన్నది కీర్తి గొప్పది అన్న పేరు ఈ స్వామికి ఉంది. ఈ మధ్యకాలం వరకు స్వామివారిని తమ చేతులతో స్పృశించి, తలను తాకించి తమ గోత్రనామాలను చెప్పుకునే అవకాశం ఉండేది. ఆయనను 'చెవిటి మల్లన్న' అనేవారు. అందుచేతనే భక్తులు మల్లికార్జుని దగ్గరకు వెళ్ళి తమ పేర్లు చెవిలో చెప్పేవారు. కానీ ఇది సరైనది కాదు. తమ కుమారుడైన కుమారస్వామి వెతుకుతూ వచ్చి తన కుమారుని కోసం తల్లితండ్రులైన పార్వతీ పరమేశ్వరులు ఇక్కడ వెలిశారు. పూర్వం భక్తులు శ్రీశైలం చేరగానే పాద ధూళి దర్శనం చేసుకొని జ్యోతిర్లింగాన్ని స్వయంగా తమ చేతులతో స్పృశించేవారు. భక్తుల రద్దీ వల్ల ఈ సౌకర్యాన్ని రద్దు చేశారు. గర్భగుడిలో అభిషేకం చేసుకొనుటకు భక్తులకు అవకాశం ఉన్నది. అయితే వారు దేవస్థానం నిర్ణయించిన రుసుం చెల్లించాలి. ఇచ్చటి జంగములు స్వామికి పూజాధికాలు నిర్వహిస్తారు. వీరశైవ మహేశ్వరులే (జంగములు) ఆలయ పూజారులు.

ఆలయ ప్రవేశ సమయంలో భక్తులు తమ కోర్కెలను "చేదుకో మల్లయ్య చేదుకో" అని విన్నవించుకొని, పిడికిళ్ళతో కణతలపై కొట్టుకునే ఆచారాన్ని తిలకించవచ్చును. రంగమండపం, వీరమండపం మధ్యన ఉన్న నందికేశ్వరుని 'శనగల బసవన్న' అని పిలుస్తారు. నంది మండపానికి ముందు ధ్వజస్తంభం దానికి దక్షిణ దిశగా మరో మండపం ఉన్నాయి. అక్కడే అక్కమహాదేవి, మల్లమ్మ విగ్రహాలున్నాయి.

ముఖ మండపానికి తూర్పున

సహస్ర లింగ దేవాలయం ఉన్నది. స్వామి గర్భాలయాన్ని ఆనుకుని ఉన్నది అర్ధనారీశ్వరాలయము. దీని పక్కనే పంచపాండవులు ప్రతిష్టించిన లింగాలున్నవి. ఇచ్చటనే యున్న వీరభద్రాలయం ఆనుకొని 'మల్లికా గుండం' ఉన్నది. ఈ గుండం సరసనే 'వృద్ధ మల్లికార్జునుని గుడి' ఉంది. భ్రమరాంబ ఆలయం: శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయం వెనుక వైపు గల మెట్ల గుండా పైకి వెళితే శ్రీ భ్రమరాంబ ఆలయం మనకు దర్శనమిస్తుంది. నిజానికి ఇక్కడ అమ్మవారు నిలుచుని ఉన్నప్పటికీ అలంకారం కారణంగా కూర్చుని ఉన్నట్లు కనిపిస్తారు. అమ్మవారి గర్భాలయం ముందు భాగంలో శ్రీ చక్రం, కమల పీఠం ఉంటాయి. ఈ కమల పీఠంపై భ్రమరాంబదేవి తపస్సు చేసినదని చెబుతారు. అమ్మవారు శక్తి పీఠాలలో ఒకటి. భ్రామరీ రూపంలో రాక్షస సంహారం చేసిన పిమ్మట దేవతల కోరికపై భూలోకంలో శ్రీశైలం మీద అవతరించింది. అమ్మవారి ఎదుట ఆది శంకరుడు శ్రీ చక్రస్థాపన చేసిన తరువాత వామాచార సంప్రదాయం క్షీణించి పోయినది. భ్రమరాంబికాదేవి ఆలయమందు బ్రాహ్మణ పూజారులు కాన వస్తారు. భక్తులు అమ్మవారి ముందు కుంకుమ పూజలు నిర్వహించి తమ కోర్కెలు విన్నవించుకుంటారు. అష్టాదశ శక్తి పీఠాలలో భ్రామరీ శక్తిపీఠం కూడా ఒకటి. భ్రమరాంబ అమ్మవారి ఆలయం వెనక గల గోడలో ఉన్న రెండు రంధ్రాలు వద్ద చెవి పెడితే ఇప్పటికీ మనకు భ్రమరనాధం వినపడుతుంది. సతీదేవి మెడ భాగం ఇక్కడ పడిరదని పురాణ కథనం.

శివరాత్రి వేడుకలు: వేలాది భక్తులు మహాశివరాత్రి వేడుకలో పాల్గొనుటకు ఈ క్షేత్రాన్ని దర్శిస్తారు. శివరాత్రి పర్వదినాన స్వామివారికి ప్రభోత్సవము, నంది వాహన సేవలతో పాటు నాటి రాత్రి పదిగంటలకు లింగోద్భవ కాలంలో మహా రుద్రాభిషేకం ప్రారంభిస్తారు. పదకొండుమంది అర్చకులు ఏకకాలంలో శ్రీ రుద్రం పఠిస్తుంటే మహా రుద్రాభిషేకం జరుగుతుంది. మహా రుద్రాభిషేకానంతరం స్వామి గర్భాలయం ముఖమండపము పైభాగంలో తొమ్మిది నందులను కలుపుతూ పొడుగాటి వస్త్రాన్ని చీకటిలో అలంకరించడమే పాగాలంకరణ. 365 రోజులలో 365 మూరలు నేసి పాగాను తయారుచేస్తారు. పాగాలంకరణ కార్యక్రమము చీకటిలో (విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తారు) జరుగుతుంది. పాగలంకరణ చేసే వ్యక్తి దిగంబరుడై అలంకరించడం ఒక విశేషం. ఇతర భక్తులు తెచ్చిన పాగాలను కూడా శ్రీ స్వామివారి ఆలయానికి అలంకరిస్తారు. ఇటువంటి ఆచారం శ్రీశైల క్షేత్రంలోనే చూడగలం. మహా రుద్రాభిషేకం మరియు పాగాలంకరణ తరువాత స్వామివార్లకు కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా భక్తుల సమక్షంలో నిర్వహిస్తారు. కన్యా రాశి వారికి శ్రీశైలం జ్యోతిర్లింగం పూజా లింగం. ఈ రాశికి అధిపతి బుధుడు. వీరు అన్ని రకాల బాధల నుండి ఉపశమనం పొందడానికి శ్రీశైలం మల్లికార్జున దర్శనం, భ్రమరాంబకు కుంకుమ పూజ, జన్మ నక్షత్రం రోజున చండీ హోమం చేసుకోవాలి. "శ్రీశైల శృంగే.." అనే శ్లోకాన్ని పఠించడం శ్రేయస్కరం. స్వామివారు నిత్యము రాత్రిపూట కళ్యాణం చేయించుకుంటారు. ఉగాది రోజున ఆలయానికి విశేషాలంకరణ చేస్తారు. మరియు

విశేష పూజలు నిర్వహిస్తారు. కార్తీక మాసంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. శ్రీశైల క్షేత్రంలో అన్ని కులాల వారికి వసతి సౌకర్యం లభిస్తుంది. దేవస్థానం వారు సత్రములు నిర్వహించుచున్నారు. గత పది సంవత్సరములలో ఈ క్షేత్రాన్ని సుందరీకరణ చేశారు. విశాలమైన రహదారులు, టూరిస్ట్ హోటల్స్, పలు భోజనశాలలు ఏర్పాటు చేయబడినవి. వివిధ ప్రాంతవాసులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. యాత్రికులు ఆటోరిక్షాలలో దర్శనీయ స్థలాలను చూడవచ్చును.

బ్రహ్మోత్సవములు: శ్రీశైలంలో ఏటా రెండుసార్లు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. మకర సంక్రాంతి వేళ నిర్వహించే బ్రహ్మోత్సవాలు సంప్రదాయంగా కళ్యాణోత్సవ విధిగా జరుగుతాయి. చంద్రావతీదేవిని వరించగ మలికార్జునుడు చెంచుల అల్లుడు. కనుక చెంచు మల్లయ్యగా ప్రసిద్ధి. వారి వివాహం సంక్రాంతి వేళ జరిగింది. అందుకే శ్రీశైలంలో సంక్రాంతికి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఇది కాక మాఘ మాసంలో శివరాత్రికి శ్రీశైల మల్లికార్జున మహాలింగ చక్రవర్తికి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుతారు. సంక్రాంతి బ్రహ్మోత్సవాలు పంచాహ్నిక దీక్షతో ఏడు రోజులపాటు నిర్వహిస్తే, మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు నవాహ్నిక దీక్షతో పదకొండు రోజులపాటు నిర్వహిస్తారు.

బ్రహ్మోత్సవాలు ధ్వజారోహణకు ప్రాముఖ్యం ఉంది. ఆలయ ప్రధాన ధ్వజస్తంభంపై, నూతన వస్త్రంపై నందీశ్వరుణ్ణి, అష్టమంగళ చిత్రాలను రచించిన పతాకాన్ని (దీనినే నంది ధ్వజ పటం అని అంటారు) చండీశ్వర స్వామి సమక్షంలో ఆవిష్కరించి సర్వదేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు. లోక కళ్యాణం కోసం జరిపే బ్రహ్మోత్సవాలలో మల్లికార్జునునికి భ్రమరాంబదేవికి విశేష అర్చనలు, చండీ హోమం వంటివి నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలలో స్వామి, అమ్మవార్లకు రెండవ రోజు నుంచి పలు వాహన సేవలు జరుగుతాయి. ఈ వాహన సేవలలో వరుసగా భృంగి వాహనం, హంస వాహనం, మయూర వాహనం, రావణ వాహనం, పుష్ప పల్లకి సేవ, గజవాహన సేవలు ఉంటాయి. మహాశివరాత్రి రోజున ప్రభోత్సవం, నంది వాహన సేవ నిర్వహిస్తారు. ఉద్వేగ భరిత క్షణాలు సంధ్యా సమయంలో ప్రారంభమవుతాయి. ప్రభ్యోం వెలిగే ఆ చండేశ్వరునికి ప్రభోత్సవం సిద్ధమవుతుంది. ఆదిదంపతులు ప్రభ పైకి విచ్చేసి ప్రభలపై ఊరేగుతూ భక్తులను సాక్షాత్కరిస్తారు. మరుసటి రోజున రథోత్సవం జరుగుతుంది. బ్రహ్మోత్సవాల చివరి రోజు రాత్రి శ్రీ స్వామి, అమ్మవార్లకు పుష్పోత్సవం, ఏకాంత సేవ, శయనోత్సవం జరపడంతో స్వామి మల్లికార్జున బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి అవుతాయి.

ఇతర దర్శనీయ స్థలాలు:

1. శ్రీశైల శిఖరం:

"కేదార స్థోదకం పీత్వా వారణాస్యాం మృతస్తథా।
శ్రీశైల శిఖరం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే॥" అని శాస్త్ర వాక్యం. కేదారనాథ్ క్షేత్రంలో నీళ్ళు తాగినా, వారణాశిలో సహజ మరణం పొందినా, శ్రీశైల శిఖరాన్ని చూసినా పునర్జన్మ ఉండదని అర్థం. అటువంటి శ్రీశైల శిఖరం ఆలయం నుంచి 8 కి.మీ దూరంలో ఉంది. అక్కడ పరమశివుడు 'వీరశంకరుడు' పేరుతో లింగరూపంలో కొలువుదీరి ఉన్నాడు. ఆలయ పై భాగంలో ఓ రోలు. దానిపై ఒక

పాత్రం ఉన్నాయి. భక్తులు పైకి చేరుకుని రోటిలో నువ్వులను వేసి తిప్పుతారు. అనంతరం నంది కొమ్ములు మధ్య నుంచి శ్రీశైల శిఖరాన్ని దర్శిస్తారు. పూర్వం శ్రీ రామచంద్రమూర్తి ఈ శిఖరం నుంచే మల్లికార్జున స్వామిని దర్శించినట్లు కథనం.

2. పాతాళగంగ: శ్రీ మల్లికార్జున ఆలయానికి ఐదు కి.మీ దూరంలో ఉన్న పాతాళగంగ (కృష్ణవేణి నది) అత్యంత పవిత్రమైనది. 900 మెట్లు దిగి ఈ గంగలో స్నానం చేసి పునీతులౌవుతారు. భక్తులు అభిషేక జలాన్ని తెచ్చుకుంటారు. ఈ మధ్యకాలంలో భక్తులు సౌకర్యార్థం ''రోప్‌వే) ఏర్పాటు చేశారు. సులువుగా భక్తులు కృష్ణవేణి నదిలో స్నానం ఆచరించవచ్చును.

3. పాలధార ` పంచదార: ఆలయానికి మూడు కిలోమీటర్ల దూరంలో ప్రధాన రహదారి పక్కనే లోయలో ఉన్న ప్రదేశమే ''పాలధార ` పంచదార'' 146 మెట్లను దిగి క్రిందకి వెళితే ఇక్కడ ఓ కొండ నుండి పాలధార ఒక జల ధారగానూ, పంచదార ఐదు జలధారాలుగానూ వెలువడుతూ కనిపిస్తాయి. ఏడాది పొడువుగా జలధారలు వస్తూనే ఉంటాయి. శివానందలహరిని రచిస్తున్న వేళ ఆదిశంకరుల తపోగ్నిని చల్లార్చేందుకు పరమేశ్వరుడు స్వయంగా ఈ జలధారలను కురిపించాడంటారు. ఈ నీరు సర్వరోగ నివారిణి.

4. హటకేశ్వరం: శ్రీశైలానికి మూడు కిలోమీటర్ల దూరంలో 'పాలధార ` పంచదార' సమీపంలో హటకేశ్వరం ఉంది. కుమ్మరి కేశప్పకు పరమశివుడు కుండ పెంకు పైన దర్శనమిచ్చి కొలువుదీరిన ప్రాంతమే హటకేశ్వరం. ఇక్కడి ఆలయంలో స్వామివారు హటకేశ్వర స్వామిగా పూజలందుకుంటున్నారు. దగ్గరలో ఉన్న పెద్ద వృక్షాన్ని సంతాన వృక్షంగా చెబుతారు. సంతాన వృక్షానికి ప్రదక్షిణలు చేసి నమస్కరిస్తే సంతానం లభిస్తుందని ఒక నమ్మకం.

5. సాక్షి గణపతి: శ్రీశైలానికి 2 కి.మీ దూరంలో సాక్షి గణపతి ఆలయముంది. ఆలయంలో వినాయకుడు పీఠం పైన ఆశీనుడై కుడికాలును క్రిందకు ఉంచి, ఎడమ కాలును మడిచి పెట్టుకుని చతుర్భుజుడిగా ఘంటంతో రాస్తున్నట్లుగా కాన వస్తారు. స్వామివారి తొండం ఎడమవైపు తిరిగి ఉంటుంది. శ్రీశైలం దర్శనం చేసే భక్తులు తమ గోత్రనామాలను స్వామి వద్ద చెప్పుకుంటారు. ఈ సాక్షి గణపతి భక్తులు శ్రీశైలం దర్శించినట్టుగా శివుని వద్ద సాక్ష్యం చెబుతాడని ప్రతీతి.

6. శివాజీ స్ఫూర్తి కేంద్రం: 1677 సం॥లో మరాటా వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ శ్రీశైలం సందర్శించాడట. అచ్చట ప్రకృతి వాతావరణానికి ముగ్ధుడై పది రోజులు ధ్యానంలో గడిపాడట. ఒక దశలో వైరాగ్యం కలిగి ఆత్మహత్య చేసుకోబోతే అమ్మ భ్రమరాంబ దర్శనమిచ్చి, వారించి రాజుగా నీకర్తవ్యాన్ని నిర్వర్తిస్తేనే నీకు మోక్షం సిద్ధిస్తుందని చెప్పి ఒక ఖడ్గాన్ని ప్రసాదించిందట. శివాజీ ఆనాడు ధ్యానం చేసినట్లు భావిస్తున్న చోట శివాజీ స్ఫూర్తి కేంద్రం 1988లో నిర్మించారు. శ్రీశైలం యాత్రికులకు ఈ స్ఫూర్తి కేంద్రం ఒక దర్శనీయ స్థలంగా మారింది.


7. అక్క మహాదేవి గుహలు: అరిగెలలో (బుట్టలలో) 10 కి.మీ కృష్ణా నదిలో ప్రయాణించి అక్క మహాదేవి గుహలను తిలకించవచ్చును. ఇక్కడ ఆరు గుహలు ఉన్నాయి. మధ్యన ఉన్న గుహలో అక్క మహాదేవి తపస్సు చేసుకునే వారట. 12వ శతాబ్దానికి చెందిన అత్యంత గొప్ప శివ

భక్తురాలు. ఈమె ఈ గుహలోని సహజ లింగాన్ని వినయ విధేయతలతో పూజించి కైలాస ప్రాప్తి పొందినట్లు చెప్పుకుంటారు.

8. కదళీ వనం: అక్క మహాదేవి గుహల నుండి అరిగెలలో అవతలికి ఒడ్డుకు చేరి సుమారు 10 కి.మీ నడిచి కదళీవనాన్ని చేరుకోవచ్చు. కలియుగంలో దత్తాత్రేయ స్వామి వారి రెండవ అవతారమైన శ్రీ నృసింహ సరస్వతీ స్వామి పాతాళ గంగలో పూలనావ ఎక్కి కదళీ వనానికి వచ్చి 300 సం॥లు పాటు తపమాచరించి అక్కలకోట స్వామిగా తిరిగి ప్రకటితమయ్యాడని దత్త భక్తులు విశ్వాసం. ఈ కదళీవనంలో దత్తాత్రేయుని పాదుకలు దీనికి నిదర్శనంగా మనకు కనిపిస్తాయి.

ఇక్కడ సహజ సిద్ధంగా ఏర్పడిన మండపంలో 2000 మంది ఒకేసారి కూర్చుని ధ్యానం చేసుకోవచ్చు. ఈ మండపం పక్కనే సన్నగా ప్రవహిస్తూ ఉండే నీరు చాలా మధురంగా ఉంటుంది. ధ్యానం చేసుకునే వారు అవసరాలకు అనువుగా ఉంటుంది.

9. ఇష్టకామేశ్వరి ఆలయం: శ్రీశైలం నుంచి డోర్నాల మార్గంలో 11 కి.మీ ప్రయాణించి అక్కడ నుండి పాలుట్ల, నెక్కంటి అడవి మార్గంలో 10 కి.మీ ప్రయాణించి ఈ ఆలయాన్ని చేరుకోవచ్చు. అనేక ప్రయాసలు జేర్చి జీపులో ఈ క్షేత్రాన్ని చేరుకోవాలి. ఇచ్చటి దేవతామూర్తి విగ్రహం ఎంతో మనోహరంగా ఉంటుంది. ఆ విగ్రహం నుదుటిని తాకితే ప్రాణం ఉన్న మనిషి నుదురును తాకినట్టుగా ఉంటుందని ప్రతీతి. ఆమె కన్నులు మూసుకొని ధ్యానముద్రలో ఉంటుంది. రెండు చేతులతో కలువ మొగ్గలను క్రింది చేతిలో రుద్రాక్ష మాలను, ఎడమ చేతిలో శివలింగాన్ని కలిగి ఉంటుంది. అమ్మవారికి భక్తులు పెరుగు అన్నం, పొంగలిని నివేదనగా సమర్పించుకుంటారు.



10. శ్రీశైలం ప్రాజెక్ట్: కృష్ణానది ప్రవాహాన్ని ఆపి, నిలువ చేసిన మానవ నిర్మిత జల ప్రాజెక్ట్. కృష్ణా నదిపై శ్రీశైలంలో నిర్మించారు. వానాకాలంలో ప్రాజెక్ట్ గేట్లు వదిలినప్పుడు జలపాతా దృశ్యాలు నయనందకరంగా కానవస్తాయి. జలవిద్యుత్ కేంద్రాలు నీరు సమృద్ధిగా ఉన్న సమయంలో పనిచేస్తుంటాయి. ప్రాజెక్ట్ అవతల వైపు (సున్నిపెంట) తెలంగాణా రాష్ట్రంలో ఉంది. శ్రీశైలం నుంచి రోజూ పెద్ద లాంచీ సర్వీసులు యాత్రీకులను నాగార్జునసాగర్ వరకు ఏర్పాటు చేశారు. కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతున్న వేళ లాంచీలో కూర్చొని ప్రకృతి వాతావరణాన్ని తిలకిస్తూ, నదికి ఇరువైపులా ఉన్న కొండల అందాలని ఆస్వాదిస్తూ ప్రయాణించడం ఒక మధురానుభూతి.

ముగింపు: శ్రీశైల క్షేత్రాన్ని జన్మలో ఒక్కసారైనా దర్శించాలి. శివరాత్రి నాడు అక్కడ ఉండి శివాభిషేకం స్వామికి స్వహస్తాలతో చెయ్యాలి. శివనామం చెప్పాలి. ఉపవాస జాగరణతో జన్మ సార్థకం చేసుకోవాలి. శివుని కృపను పొందాలి.

# వార్తా విశేషాలు

ట్విట్టర్ (ఎక్స్ )లో ఖాతా తెరిచిన కేసీఆర్ భారస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు. ట్విట్ట-ర్ (ఎక్స్) లో ఖాతా తెరిచి ... సామాజిక మాధ్యమం ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యారు. ఇప్పటివరకు భరోసా పార్టీయే  పేరుతో ట్విట్టర్ లో ఖా ఉంది. తాజాగా ఎక్స్ పేరుతో ఖాతా ప్రారంభించారు. సామాజిక మద్యమం ద్వారా తమ అభిమాన నేత అందుబాటులోకి  రావడం పట్ల  పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రజలందరికీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమా-నులు, పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కేసీఆర్ మొదటి పోస్ట్ చేశారు .

---

జేఈఈ మెయిన్స్ ఆలిండియా టాపర్ గా రైతు బిడ్డ

మహారాష్ట్రలోని మారుమూల గ్రామానికి చెందిన ఓ రైతు బిడ్డ జేఈఈ మెయిన్స్ అఖిల భారత స్థాయిలో మొదటి స్థానంలో నిలిచాడు. మహారా-ష్ట్ర లోని వాసిం జిల్లాకు చెందిన రైతు కుమారుడు నీలి కృష్ణ గజారే  (19) జేఈఈ మైన్స్ ఫలితా-ల్లో  దేశంలోనే  ప్రథమ  ర్యాంకు సాధించారు. ఈ పరీ-క్షల కోసం రోజుకు 10 గంటలు పైనే చదివినట్లు ఆయన తెలిపారు. నీలి కృష్ణ  క్రీడల్లో కూడా రాణిస్తున్నాడని, విలు విద్యలో  సైతం జాతీయ స్థాయి టోర్నీల్లో పాల్గొ-న్నాడని  ఆయన తండ్రి నిర్మల్ గజారే తెలిపారు.  ఐఐటి  చదువుకుని, సైంటిస్ట్ కావడం తన లక్ష్యమని నీళికృష్ణ  తెలిపారు .

---




ఎవరెస్ట్ బేస్ క్యాంప్ కు ఆరేళ్ళ బాలుడు

హిమాచల్ ప్రదేశ్ లోని బిలాస్ పూర్ కి చెందిన ఆరేళ్ళ బాలుడు ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శిఖరం బేస్ క్యాంప్ లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. బిలాస్ పుర జిల్లాలోని  జుకల్లా  ప్రాంతానికి చెందిన  ఈ

తరగతి చదువుతున్నాడు. ఆరు నెలల పాటు ట్రెక్కింగ్ లో కఠిన శిక్షణ తీసుకున్నాడు.

---

## ఐటీ లో తగ్గుతున్న ఉద్యోగులు




టాప్ -5 కంపెనీల్లో 69 వేల మంది దేశంలోని ప్రధాన ఐటీ కంపెనీల్లో ఉద్యోగుల సంఖ్య నానాటికీ క్షీణిస్తోంది . సాధారణంగా ఐటీ కంపెనీల్లో ఉద్యోగాల పెరుగుదల ఉంటుంది. కానీ తగ్గడం అరుదు. అలాంటిది ఒక హెచ్ సీ ఎల్టెక్నాలజీస్ మినహా మిగిలిన ప్రధాన కంపెనీల్లో ఇదే ధోరణి కనిపిస్తోంది. 2023 --24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఏకంగా 69 వేళా మేరకు ఉద్యోగుల సమాఖ్య క్షీణించింది . ఆశించిన స్థాయిలో డిమాండ్ లేకపోవడమే దీనికి కారణమంటున్న విశ్లేషకులు.

---

## ఎన్నికల యుద్ధానికి నామినేషన్ల హడావిడి

## తెలుగు రాష్ట్రాల్లో కీలకమైన నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగింపు

ఏపీ,తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో అతి ముఖ్యమైన నామినేషన్ల గడువు ముగిసింది. ఏపీ లోని 175 శాసనసభ నియోజక వర్గాలకు మొత్తం 4,210 నామినేషన్లు, 25 లోక్ సభ నియోజక వర్గాలకు 731 నామినేషన్లు దాఖలయ్యాయి. తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాలకు గాను 625 నామినేషన్లు నమోదయ్యాయి. మే 13 న పోలింగ్, జూన్ 4న ఓట్ల లెక్కింపు జరగనుంది .

ఎన్నికల ప్రచారంలో ఎవరి ఎత్తుగడలు వారివే. ప్రజల్లోకి వెళ్లేయకు ప్రతీ పార్టీ వారి వారి వ్యూహాలతో అవతల పార్టీని ఓడించి, అధికారంలోకి ఎలాగైనా రావాలని ఏ పార్టీలో ఎక్కడ లొసుగులు దొరుకుతాయా! అవి ప్రజల్లోకి ఏ విధంగా తీసుకువెళ్లాలి? అని మండుటెండలు, వేడి గాలులు కూడా లెక్క చెయ్యకుండా, ప్రజలను రప్పించి మరీ రోడ్ షో లు నిర్వహిస్తున్నా రు. వేములవాడ, కరీంనగర్ జిల్లా అల్గునూర్లో నిర్వహించిన వేములవాడ, మానకొండూర్ నియోజక వర్గాల భారాస బూత్ సభ్యుల సమావేశాల్లో చొప్పదండి రోడ్ షో లో కేటీఆర్ మాట్లాడుతూ, హైదరాబాద్ ను కేంద్రపాలిత ప్రాంతంగా మార్చేందుకు కేంద్రం లోని భాజపా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఆరోపించారు. అలాగే మన రాష్ట్ర అవసరాలు తీర్చకముందే నదుల అనుసంధానం పేరిట గోదావరి జలాలను ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని అన్నారు. వీటిని అడ్డుకునే శక్తి ఒక్క భారాసకె ఉందని, కేటీఆర్ అన్నారు.

---

## ఏడు లక్షల కోట్ల అప్పు, ఎండిపోయిన రిజర్వాయర్లు

రూ 50, 000 వేల కోట్లతో పూర్తి చేయాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ లక్షన్నర కోట్లు, నివాసా-

నికి విలాసవంతమైన భవనాలు, కావాల్సిన వారికి కాంట్రాక్టు విలువను భారీగా పెంచి రూ లక్ష పనిని రూ 10 లక్షలు చేయడం. ఇలా అనేక రకాలుగా భారాస హయాంలో ఖజానాపై భారం మోపి అప్పులు చేశారని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు, ఎండిపోయిన రిజర్వాయర్లను కేసీఆర్ మా ప్రభుత్వానికి వారసత్వంగా ఇచ్చారు. ఇప్పటికే ప్రతి నెల రూ 500 కోట్ల నుంచి రూ 600 కోట్ల వరకు ఆదాయం పెరిగింది దుబారాను తగ్గించడం, ఆదాయం పెంపు వంటి చర్యలు తీసుకోవడం వల్ల మేం వచ్చాక నాలుగు నెలల్లోనే రూ 26 వేల కోట్లు అప్పు చెల్లించాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారంటీల్లో ఐదు అమలు చేశామని, ఆగస్టు 15 లోగా రైతుకు ఋణ మాఫీ చేసి తీరుతామని, ఆర్ ఎస్ ఎస్ ను స్థాపించి వందేళ్లు అయినా సందర్భంగా రిజర్వేషన్ల రద్దుకు కుట్ర జరుగుతోందని, ఎస్సీ, ఎస్టీ టీ, ఓబీసీ రిజర్వేషన్లు ఉండాలనుకునేవారు కాంగ్రెస్ కు ఓటేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు .



---

## ఏపీ లో ఉమ్మడి మ్యానిఫెస్టో విడుదల

ఏపీలో కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టోను మంగళవారం విడుదల చేసింది. ఏపీ ఎన్నికలకు తెదేపా -భాజపా -- జనసేన కూటమి పార్టీ నేతలు దీన్ని ఉండవల్లి లోని తెదేపా అధినేత చంద్రబాబు నివాసంలో ఆవిష్కరించారు. తెలుగు జాతికి పూర్వ వైభవం తీసుకురావాలన్న లక్ష్యంతోనే మూడు పార్టీలు కూటమిగా జట్టు కట్టామని, రాష్ట్రాన్ని కాపాడుకోవడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. పేదల సంక్షేమం కోసం సూపర్ సిక్స్ పథకాలతో మ్యానిఫెస్టోను రూపొందించినట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు. ఎన్డీయే హామీల్లో ముఖ్యమైనవి: 1. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం 2. దీపం పథకం కింద ప్రతీ ఇంటికి ఏడాదికి మూడు సిలిండర్లు 3. ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వరకూ ప్రతీ మహిళకు నెలకు రూ 1500 చొప్పున ఏడాదికి రూ 18000. 4. నిరుద్యోగ యువతకు నెలకు రూ 3000 చొప్పున భృతి 5. యువతకు ఏటా 4 లక్షల చప్పున ఐదేళ్ళలో 20 లక్షల ఉద్యోగాలు 6. ప్రతి ఇంటికి ఉచిత కుళాయి కనెక్షన్, సచ్ఛమైన తాగునీటి సరఫరా. ఈ విధంగా పలు హామీలు ఇచ్చి, రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు,



విధ్వంస పాలనను సాగనంపేందుకు కూటమి ముందుకొచ్చింది అని పవన్ అన్నారు .

## సీఎం రేవంత్ రెడ్డిని అరెస్టు చేయాలి

రిజర్వేషన్లపై కేంద్ర హోంమే మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని, ఫక్ వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేశారనే అభియోగంతో తెలంగాణా సీఎం పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తో పాటు మరో నలుగురు కాంగ్రెస్ నేతలకు ఢిల్లీ పోలీసులు సోమవారం నోటీసులు అందజేశారు. అబద్ధపు ప్రచార కేసులో రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఇలాంటి కేసులో గతంలో అస్సాంలో ఒకరిని అరెస్టు చేశారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డిని కూడా అరెస్టు చేయాలి లేదంటే ప్రధాని మోడీ, రేవంత్ రెడ్డి కలిసి పోయినట్లే అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు మే 1 న ఉదయం 10. గంటలకు ఢిల్లీ ద్వారకా సెక్టారులోని పోలీస్ ప్రత్యేక విభాగంలో విచారణ-కు హాజరై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు.



ఇటీవల ఓ సభలో అమిత్ షా ప్రసంగిస్తూ 'భాజపా అధికారంలోకి వస్తే .రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తాం. ఎస్టీ. ఓబీసీ లకు చెందిన ఆ రిజర్వేషన్లను వారికే ఇచ్చేస్తాం అన్నారు. .

## అమెరికా అధ్యక్షుడు బైడెన్ తడబడ్డారు


అమెరికా అధ్యక్షుడు బైడెన్, రెండో ప్రపంచ యుద్ధంలో తన మావయ్యను నరమాంస భక్షకులు తినేశారంటూ పిట్స్ బర్గ్ లో మాట్లాడుతూ అన్నారు. ఆయన చేసిన ప్రసంగంతో మరోసారి బైడెన్ జ్ఞాపక శక్తి పై సందేహాలు లేవనెత్తుతు-న్నాయి. తన మావయ్య సెకండ్ లెఫ్టినెంట్ ఆంబ్రోస్ జె .ఫి నెగన్ జూనియర్ ను పపువా న్యూగినియా లో నరమాంస బక్షులు తినేశారని పేర్కొన్నారు.



## కేసీఆర్ మోకాళ్ళ యాత్ర చేసినా నమ్మే పరిస్థితిలో ప్రజల్లేరు --- ఎంపీ లక్ష్మణ్

వికసిత్ తెలంగాణ పత్రాన్ని వికసిత్ భారత్ తరహాలో విడుదల చేస్తామని భాజాపా రాజ్య సభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. నాంపల్లి లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన

మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 102 స్థానాలకు ఎన్నికలు పూర్తయ్యాయని .. 21 రాష్ట్రాల్లో ఓటింగ్ సరళి చూస్తుంటే ... మోడీ మేనియా స్పష్టంగా కనిపిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో 12 సీట్లు గెలుస్తామనే నమ్మకం మాకుందని, మోడీ చరిష్మాను భారాస, కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోతున్నాయన్నారు.



20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని కేసీఆర్ అంటున్నారు. ఆ లోపే రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ హస్తం పార్టీ లోకి వీడుతున్నట్లు ప్రకటించారు. మరోవైపు రేవంత్ రెడ్డి అభద్రతా భావంలో ఉన్నారని , ఆయన పాలన ఓటమికి దారులు వెతుక్కుంటున్నట్లు ఉందని అన్నారు. కేసీఆర్, కేటీఆర్ కు అహంకారం తగ్గలేదు. అధికారం లేకుండా ఉండలేక పోతున్నారు. పదేళ్ల అవినీతితో విసుగు పుట్టి ఆయనను ఇంటికే పరిమితం చేశారు. కేసీఆర్ బస్సు యాత్ర కాదు కదా, మోకాళ్ళ యాత్ర కూడా చేయలేరు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ కనుమరుగయ్యే పరిస్థితి ఉంది. కాంగ్రెస్, భారాసలకు భవిష్యత్ లేదు అని లక్ష్మణ్ అన్నారు .

---

## నామినేషన్ల పర్వం షురూ

తెలంగాణా రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల నామినేషన్ల హడావిడి మొదలైంది. రాజకీయ సందడి ఊపందుకోవడంతో, రాష్ట్రం లోని 17 లోక్ సభ నియోజక వర్గాలకు ఎన్నికల అధికారులు గురువారం ఉదయం నోటిఫికేషన్లు జారీ చేశారు. దాంతో ఎన్నికల పర్వంలో కీలకమైన నామినేషన్ల ఘట్టానికి తెర లేచింది. రాజకీయ పార్టీలు తమ తమ బలాలను చాటుకోవడానికి నానామినేషన్ల సందర్భంగా అభ్యర్థులు భారీ ర్యాలీలను ఏర్పాటు చేసుకున్నారు. తొలి రోజు ప్రధాన రాజకీయ పార్టీ పరంగా చూస్తేభాజపా నుంచే ఎక్కువ నామినేషన్లు దాఖలయ్యాయి. అభ్యర్థులు ర్యాలీలు కూడా నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి నామినేషన్ వేశారు. ఈ నెల 23 న నాయకులు, కార్య కర్తలతో వెళ్లి, మరో సెట్ సమర్పించనున్నారు. భారాస నుంచి మాత్రం ఎవరు దాఖలు చేయలేదు. తొలి రోజు 42 మంది అభ్యర్థులు 48 సెట్లు దాఖలు చేశారు. హైదరాబాద్, సికింద్రాబాద్ నియోజక వర్గాలకు, ఉప ఎన్నిక జరిగే సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానానికి ఒక్కటీ దాఖలు కాలేదు. అసెంబ్లీయే ఎన్నికలు ముగిసిన ఐదు నెలలోనే రాజకీయ హడావుడి మొదలైంది.

---

## పిల్లలతో అశ్లీల వీడియోలు తీయడం నేరం, ఆందోళన కరం --- సుప్రీం కోర్టు

చిన్న పిల్లలు అశ్లీల వీడియోలు చూడడం నేరం కాకపోవచ్చేమో గానీ, పిల్లలను ఉపయోగించి అశ్లీల వీడియోలు తీయడం తీవ్రమైన ఆందోళన కలిగించే విషయమే గాక నేరమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. పిల్లల అశ్లీల వీడియోలు డౌన్లోడ్ చేసుకుని చూడడాన్ని పోక్సో, ఐటీ చట్టాల కింద నేరంగా పరి-

గణించలేమని, మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన అప్పీలు-ను సర్వోన్నత న్యాయస్థానం విచారించింది. బాలల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్యా-రెడీఅయాబాద్ కు చెందిన 'జస్ట్ రైట్స్ ఫార్ చిల్డ్రన్ అలయెన్స్ 'ఢిల్లీ కి చెందిన బచావం బచావో ఆందోళన్ ఎన్జీవో ఈ అప్పీలును దాఖలు చేసాయి.



ఈ వ్యవహారంలో జనవరి 11 న తీర్పు చెప్పిన మద్రాసు హైకోర్టు .. తన మొబైల్ ఫోన్ లో చిన్న పిల్లల అశ్లీల వీడియో లను డౌన్లోడ్ చేసుకున్న 28 ఏళ్ల యువకుడికి వ్యతిరేకంగా క్రిమినల్ క్రిమినాల చర్యలు తీసుకోకుండా రద్దు చేసింది. ఎంజీవోల తరపున సీనియర్ న్యాయవాది హెచ్ ఎస్ పుల్కా సుప్రీం కోర్టులో వాదనలు వినిపించారు. మద్రాసు హైకోర్టు నిర్దోషిగా ప్రకటించిన నిందితుడి తరపున హాజరైన న్యాయవాది .. ఆ వీడియోలు తన క్లయింట్ వాట్సాప్ కు ఆటోమేటిక్ గా డౌన్లోడ్ అయినట్లు సుప్రీంకోర్టుకు నివేదించారు. అప్పీలును విచారిం-చిన ప్రధాన న్యాయమూర్తి జాస్తి చంద్రచూడ్, జస్టిస్ జె బి పార్డీ వాలాల ధర్మాసనం తీర్పును రిజర్వ్ లో ఉంచింది. ఈ సందర్భంగా ధర్మాసనం కొన్ని సూచనలు చేసింది. ' ఎవరికైనా అటువంటి వీడియోలు బాక్స్ లో వస్తే సంబంధిత చట్టాల కింద పరిశీలనను నివారించడానికి వాటిని డిలీట్ చేయాలి. అలా చేయకుండా ఐటీ నిబంధనలను ఉల్లంఘిస్తే అప్పుడు అది నేరమవుతుంది అని స్పష్టం చేసింది. ఈ కేసుపై తన అభిప్రాయాలను తెలపాలని, ఏప్రిల్ 22 లోగా లిఖితపూర్వకంగా తెలపాలని జాతీయ బాలల హక్కుల సుసంఘాన్ని సీజేఐ కోరారు. వాదనలు ముగిశాయని, తీర్పును రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించారు.

---

ఎంపీ అభ్యర్థి మాధవీలతను ఆలింగనం ... సస్పెండ్ చేసిన సీపీ



ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించిన సైదాబాద్ ఏఎస్సై ఉమాదేవి సస్పెండ్ అయ్యారు. ఎన్నికల ప్రచారంలో ఉన్న హైదరాబాద్ భాజపా ఎంపీ అభ్యర్థి మాధవీలతను ఆమె ఆలింగనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ కావడంతో పోలీసు శాఖ చర్యలు తీసుకుంది. ఉమా-దేవిని సస్పెండ్ చేస్తూ, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీని-వాస్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

## కవితకు బెయిల్ ఇవ్వొద్దు --- సీబీఐ

ఢిల్లీ మద్యం విధానంపై సిబిఐ నమోదు చేసిన కేసులో కవిత బెయిల్ పిటిషన్ పై వాదనలు ముగిశాయి. పీఎంఎల్ ఏ సెక్షన్ 45 ప్రకారం బెయిల్ కు కవిత అర్హు-రాలని ఆమె తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఆమెను అరెస్టు చేశారని అన్నారు. ఈడీ కస్టడీలో ఉన్న ఆమెను సీబీఐ ఎందుకు అరెస్టు చేసిందని, ఎలాంటి ఆధారాలు లేకుండా ఆమెను అరెస్టు చేశారని అన్నారు. భారాస కు కవిత స్టార్ క్యాంపెయినర్ అనీ , ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసులకు అరెస్టు అవసరం లేదని చెప్పారు .



లిక్కర్ కేసులో ఆమె కీలక వ్యక్తిగా ఉన్నారని, ఈ కేసు దర్యాప్తునకు కవిత ప్రభావితం చేయగలరని సీబీఐ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. ఆమెకు బెయిల్ ఇవ్వొద్దు అని కోరారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం మే 2 న తుది ఉత్తర్వులు ఇస్తామ-ని తెలిపింది. మరో వైపు ఢిల్లీ మద్యం విధానంలోని ఈడీ కేసులోనూ కవిత బెయిల్ పిటిషన్పై రోస్ అవెన్యూ న్యాయ స్థానంలో విచారణ కొనసాగుతోంది.

---

## మోదీ , కేసీఆర్ ఇద్దరూ తోడు దొంగలే --- సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణలో ఐదు గ్యారంటీలు అమలు చేశామని, త్వరలోనే రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ కూడా పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ లో కాంగ్రెస్ ఆధ్వ-ర్యంలో నిర్వహించిన 'జనజాతర' సభలో మాట్లాడుతూ, 'నాగోబా జాతరకు రూ 4 కోట్లు కేటాయించనున్నాం. కుప్టి ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ ను సస్యశ్యామలం చేస్తాం., తుమ్మిడిహట్టి లో ప్రాణహిత -- చేవెళ్ల ప్రాజెక్టు కడతాం .దానికి బీఆర్ అం-బేత్కర్ పేరు పెడతాం అన్నారు. ఆదిలాబాద్ లో కొత్త యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం అని మోడీ, కేసీఆర్ ఇద్దరూ తోడుదొంగలే అని అన్నారు.



35 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సుల్లో ప్రయాణించారు. తెలంగాణా ప్రభుత్వం వచ్చాక అన్న-దాత పండించిన ప్రతి గింజ కొంటున్నాం. పదేళ్లలో కేసీఆర్ ఉద్యోగాలు ఇవ్వకుంటే, కాంగ్రెస్ మూడు

నెలల్లోనే 30 ఉద్యోగాలు ఇచ్చింది. బీసీ జనగణన చేయాలని మా ప్రభుత్వం నిర్ణయించింది ఇక్కడ ఉన్న సీసీఐ సిమెంట్ పరిశ్రమను కేసీఆర్ , మోడీ కలిసి మూసేసారు. తొందర్లోనే దీన్ని తెరిపిస్తాం. ఉచిత కరెంటు తో పేదల ఇల్లు వెలుగుతున్నాయి. రూ 500 లేక్ మేం గ్యాస్ సిలిండర్ ఇస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టాలని వాళ్లిద్దరూ అంటున్నారు . గత ప్రభుత్వం పాలనలో రైతులు పండించిన ధాన్యం కొనకపోవడంతో రైతులు కల్లాల్లోనే చనిపోయారు అని రేవంత్ రెడ్డి అన్నారు .

---

## ముస్లిం మహిళలకు పార్లమెంటు లో రిజర్వేషన్లు
## ఎంఐఎం అధినేత అజారుద్దీన్ ఓవైసీ డిమాండ్



పార్లమెంటు లో మైనారిటీ వర్గాలకు చెందిన మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంటోందని ఎంఐఎం అధినేత అసరుద్దీన్ ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. చట్ట సభల్లో ముస్లిం మహిళలకు రిజర్వేషన్లు కల్పించవలసిన ఆవశ్యకతను ఇది సూచిస్తోందని, బీహార్ లోని కిషన్ గంజ్ లో నిర్వహించిన సభలో ప్రసంగిస్తూ ఆయన ప్రస్తావించారు. రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యానికి ఎంఐఎం వ్యతిరేకమంటూ భాజపా. ఆరెస్సెస్ తమపై దుష్ప్రచారం చేస్తున్నాయని అజారుద్దీన్ ఆరోపించారు. సికింద్రాబాద్ లో 20 ఎల్లా క్రితమే ఎంఐఎం తరపున ఓ మహిళను ఎన్నికల బరిలో పోటీకి దించామని గుర్తు చేశారు.

స్వాతంత్రయం వచ్చినప్పటి నుంచి లోక్ సభకు 17 సార్లు ఎన్నికలు జరిగినప్పటికీ ఎంపీలైన ముస్లిం మహిళలు 20 మనదేనని తెలిపారు. ఈ పరిస్థితిని నివారించడానికి ముస్లిం మహిళలకు పార్లమెంటులో స్థానం కల్పించాలని , బీహార్ లోని కిషన్ గంజ్ లోక్సభ స్థానంలో ఎంఐఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అక్తరుల్ ఇమాం తరపున నిర్వహించిన ప్రచార సభలో అజారుద్దీన్ అన్నారు.

---

## అమెరికాలో కొత్త నిబంధన
## విమానాలు రద్దయితే ఆటోమేటిక్ రిఫండ్



విమానాలు రద్దు, మార్గం మళ్లింపు వంటి సందర్భాల్లో, ప్రయాణికుల నుంచి ఎలాంటి అభ్యరాధన లేకుండానే వారి సొమ్ము వాపస్ చేసేలా అమెరికా ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకువచ్చింది. అనవసరపు రుసుముల భారం నుంచి వినియోగదారులను రక్షించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.

ఈ కొత్త నిబంధనల ప్రకారం ప్రయాణీకులు ప్రత్యేకంగా అభ్యర్ధించక పోయినా వారికి అందించవలసిన రిఫండ్ లను క్రెడిట్ కార్డు ద్వారా సొమ్ము చెల్లించిన వారికి ఏడూ పని దినాలు, ఇతర మార్గాల్లో చెల్లించిన వారికి 20 రోజుల్లో డబ్బు తిరిగి ఇచ్చేయాలి. కొనుగోలు సమయంలో వారు ఏ మాద్యం లో చెల్లించారో అదే రూపంలో చెల్లించాలి. వోచర్లు, ట్రావెల్ కార్డులు ఇతరత్రా రూపంలో పరిహారం ఇవ్వడానికి వీల్లేదు.ప్రయా-ణీకుడు అభ్యర్థిస్తే మాత్రం వారు కోరుకున్న విధంగా ఇవ్వచ్చు .

విమాన యాన సంస్థలు, టికెట్ఏజెంట్లు రిఫండ్లలో ఎలాంటి కోట పెట్టకూడదు. ఏవైనా సేవలు వి-నియోగించుకుని ఉంటే, దానివరకు మాత్రమే మినహాయించుకుని మిగిలిన మొత్తాన్ని వాపస్ ఇవ్వాలి . లగేజ్, రిజర్వేషన్ మార్పు లేదా రద్దుపై ఎంత తీసుకుంటారో ముందే తెలియజేయాలి. అప్పుడే కష్టమర్లకు అవగాహన ఉంటుంది. రిజర్వేషన్ మార్పు, రద్దుకు సంబంధించిన నిబంధనలను కచ్చితంగా తెలియజే-యాలి.

పలు సేవల పేరిట విమాన సంస్థలు అదనపు రుసుములు వాసులు చేస్తున్నాయి. పైగా వాటిని ప్రయా-ణీకులకు తెలియజేయడం లేదు. తీరా చెల్లించేటప్పుడు వివిధ రకాల చార్జీలను చూసి వారు ఆశ్చర్యపో-వాల్సిన పరిస్థితి నెలకొంటోంది .

అలాంటి వాటికి అన్నిటికి చెక్ పెట్టడానికే అమెరికా ఈ నిబంధనలు తీసుకువచ్చింది .

---

## ఎన్నికల అఫిడవిట్ లో ఆస్తులు --- పవన్ కళ్యాణ్
## సంపాదన రూ 114 కోట్లు ... అప్పు రూ 64 కోట్లు




జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తూ, తన ఆదాయం, అప్పులు, చెల్లించిన అప్పుల వివరాలు ఎన్నికల అఫిడవిట్ లో వివరాలను వెల్లడించారు.

ఐదేళ్ళలో ఆయన సంపాదన రూ 114,76,78,300. ఇందుకు ఆదాయపన్ను గా రూ 47,07,32,875, జీఎస్టీ కింద రూ 26,84,70,000 చెల్లించినట్లు ఎన్నికల అఫిడవిట్ లో పేర్కొన్నా-రు. పవన్ అప్పులు రూ 64,26,84,453గా ప్రక-టించారు. ఇందులో వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న ఋణాలు రూ 17, 56, 84, 453 వ్యక్తుల నుంచి తీసుకున్నవి రూ 46,70 కోట్లు అని వివరించారు.

ఇక విరాళాలు :

వివిధ సంస్థలు. జనసేన పార్టీ నిర్వహించిన సేవా కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల కోసం

రూ. 17, 15,00,000 విరాళం అందించినట్లు తెలిపారు. పార్టీ చేపట్టిన కౌలు రైతు భరోసా, జనసేన క్రియాశీలక కార్యకర్తల ప్రమాద బీమా లాంటి కార్యక్రమాల కోసం వేర్వేరు సందర్భాల్లో విరాళాలు అందజేసినట్లు వివరించారు. వివిధ సంస్థలకు రూ 3, 32,11,717 ల విరాళాలు అందజేశారు. కేంద్రీయ సైనిక్ బోర్డు కు రూ కోటి, పీఎం సిటిజన్ అసిస్టెన్స్ అండ్ రిలీఫ్ ఫండ్ కు రూ కోటి, ఎపి సీఎం సహాయ నిధికి రూ. 50 లక్షలు, శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు కు రూ 30, 11, 717, పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫార్ హ్యూమన్ ఎక్స్ లెన్స్ కు రూ 2 లక్షలు విరాళం ఇచ్చినట్లు పేర్కొన్నారు .



శ్రీ సత్య సాయి తాగునీరు ఆర్టీసీ ప్రయాణీకుల వద్దకే

వేసవిలో ప్రయాణీకుల దాహార్తిని తీర్చేలా ... నేరుగా బస్సుల్లోకే వెళ్లి తాగునీటిని అందిస్తోంది శ్రీ సత్య సాయి సంస్థ. తాజాగా జూబ్లీ బస్ స్టేషన్ లో శ్రీ సత్యసాయి సంస్థ సేవకులు మొబైల్ మినీ వాటర్ ట్యాంకులతో ప్రయాణీకుల వద్దకే వెళ్లి, తాగునీటిని అందించారు ఈ వేసవి రోజులో కనీసం దూరప్రయాణం చేసే బస్సుల్లో ప్రయాణీకులకయినా తాగునీటిని ఏర్పాటు చేయాలని ప్రయాణికులు ఆర్టీసీని కోరుతున్నారు.


రమణ దీక్షితులు పై 41A నోటీసు --- పోలీసులకు హైకోర్టు ఆదేశం



తితిదే మాజీ ప్రధాన అర్చకులు ఏవీ రమణ దీక్షితులు పై నమోదు చేసిన కేసులో సీఆర్ పీసీ సెక్షన్ 41ఏ నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జ్యోతిర్మయి ప్రతాప ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారు. సామాజిక మాధ్యమాల వేదికగా శ్రీవారి ఆలయం, తితిదే అధికారుల పై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో తితిదే ఐటీ శాఖకు చెందిన మురళీ సందీప్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా రమణ దీక్షితులపై ఈ ఏడాది 23న పోలీసులు కేసు నమోదుచేశారు. ఈ కేసును కొట్టేయాలని కోరుతూ రమణ దీక్షితులు హైకోర్టులో వ్యాజ్యం వేశారు. పోలీసులు నమోదు చేసిన సెక్షన్లన్నీ ఏడేళ్ల లోపు జైలు శిక్షకు వీలున్నవేనని, విచారణ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు నివేదించారు. ఈ వాదనను పరిగణలోకి తీసుకున్న న్యాయమూర్తి 41ఏ నోటీసు నిబంధనను పాటించాలని పోలీసులను ఆదేశించారు. ఒక వేళ పోలీసులు ఈ కేసులో అభియోగ పత్రం దాఖలు చేస్తే దానిని సవాలు చేసుకునే

స్వేచ్ఛను పిటిషనర్ కు ఇస్తూ వ్యాజ్యంపై విచారణ ను మూసివేశారు.

అత్యవసరమైతేనే బయటకు వెళ్ళండి --- వాతావరణ శాఖ



భానుడి ఎఫెక్ట్ తో తగ్గిన జనసంచారం

రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరగడంతో ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు అవసరమైతే తప్ప బయటకు రావద్దని వాతావరణ శాఖ తెలిపింది. గత ఏడాది కంటే ఈ ఏడాది ఎండలు విపరీతంగా ఉన్నాయి. బయటకు రావాలంటే ప్రజలు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో అక్కడక్కడా ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

వీవీ ప్యాట్ లపై సుప్రీం తీర్పు ... విపక్షాలకు గట్టి చెంప దెబ్బ --- మోదీ




ఎలక్ట్రానిక్ యంత్రాల్లో (EVM) నమోదైన ఓట్లతో 100 శాతం వీవీప్యాట్ ల స్లిప్పులను సరిపోల్చి లెక్కించాలన్న పిటిషన్లను సుప్రీం కోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. ఈ తీర్పును ప్రధానమంత్రి మోదీ స్వాగతించారు. ఇదే అదునుగా విపక్షాలే తీవ్ర విమర్శలు గుప్పించి, దేశ ప్రజలకు వారు క్షమాపణ చెప్పాలని అన్నారు.

బీహార్ లోని అరారియాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని ... సుప్రీం తీర్పుపై స్పందిస్తూ ఈ రోజు ప్రజాస్వామ్యానికి గొప్ప రోజు. మన ఎన్నికల ప్రక్రియను, ప్రజాస్వామ్య విలువలను యావత్ ప్రపంచం కొనియాడుతుంటే విపక్షాలు మాత్రం తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాటిని కించపరుస్తున్నాయి. ఈవీఎంలపై అనుమానాలు రేకెత్తేలా ప్రతిపక్ష కూటమిలోని ప్రతీ నేత నిరంతరం అసత్య ఆరోపణలు చేస్తున్నారు . అల్లాంటి వారికీ సుప్రీం తీర్పుతో గట్టి చెంప దెబ్బ తగిలిందని చెప్పచ్చు. బ్యాలెట్ బాక్సులను దోచుకోవాలి కళలు కంటున్నా వారి కుట్రలను భగ్నం చేసింది. ఇది ప్రజా స్వామ్యానికి దక్కిన విజయం అని మోడీ తెలిపారు.

ఎన్నికల కౌంటింగ్ సమయంలో మొత్తం వీవీ ప్యాట్ స్లిప్ లను లెక్కించాలి, లేదా పేపర్ బ్యాలెట్ ఓటింగ్ ను తిరిగి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు శుక్రవారం తిరస్కరించింది . ఒక వ్యవస్థను గుడ్డిగా అపనమ్మకంతో చూడడం ... అనవసర అనుమానాలకు దారితీస్తుందని, ఈ సందర్భంగా ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రస్తుతం లోక్ సభ ఎన్నికలు జరుగుతున్న వేళా ఈ తీర్పు ప్రాధాన్యం సంతరించుకుంది.

---

## రష్యా నుంచి 10 మంది భారతీయులు స్వదేశానికి



రష్యా సైన్యంలో సహాయక సిబ్బందిగా పనిచేస్తున్న భారతీయుల్లో 10 మంది సురక్షితంగా స్వదేశానికి తిరిగివచ్చారని విదేశీ వ్యవహారాల శాఖ వెల్లడించింది. మిగిలినవారిని కూడా క్షేమంగా తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని తెలిపింది. విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ గురువారం విలేకర్ల సమావేశంలో ఈ అంశంపై మాట్లాడుతూ, ఇంకా తమ ససైన్యంలో సహాయక సిబ్బందిగా కొనసాగుతున్న భారతీయులను వెనక్కి పంపిస్తామని, రష్యా హామీ ఇచ్చినట్లు చెప్పారు. వారి సమాఖ్య దాదాపు 200 వరకు ఉంటున్నాడని ఇటీవల వార్తలొచ్చాయి. మరో వైపు -- ఇరాన్ సైన్యం స్వాధీనం చేసుకున్న ఇజ్రాయిల్ సంబంధిత నౌకలోని 16 మంది భారతీయ సిబ్బంది ఆరోగ్యంగా ఉన్నారని జైస్వాల్ తెలిపారు . వారితో భారతీయ దౌత్య అధికారులు మాట్లాడారని, అయితే సాంకేతిక పరమైన అంశాల కారణంగా .. వారిని స్వదేశానికి తీసుకురావడంలో జాప్యం జరుగుతోందని చెప్పారు.

---

## 'నోటా ' కు ఎక్కువ ఓట్లు వస్తే ..? ఈసీకి సుప్రీం నోటీసులు

ఎన్నికల్లో నోటాకు అధికంగా  ఓట్లు వస్తే .. సదరు నియోజకవర్గ ఫలితాన్ని రద్దు చేసి, కొత్తగా ఓటింగ్ నిర్వహించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిని పరిశీలించిన ధర్మాసనం ... ఈ అంశంపై భారత ఎన్నికల సంఘానికి నోటీసులు జారీచేసింది. శివ్ ఖేరా అనే రచయితా పిల్ ద్వారా లేవనెత్తిన అంశాలను  అంశాలను  అంశాలను పరిశీలించేందుకు  ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ జేబీ పార్టీవాలా , జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం అంగీకరించింది.

నోటాకంటే తక్కువ ఓట్లు సాధించిన అభ్యర్థులను తదుపరి ఎన్నికల్లో (ఐదేళ్లపాటు  అన్ని ఎన్నికల్లో ) పోటీ చేయకుండా చేసేలా నిబంధనలు రూపొందించాలని ఆ పిటిషన్ లో పేర్కొన్నారు. అంతేకాకుండా నోటాను ' కల్పిత అభ్యర్థి' గా  తెలియజేస్తూ విస్తృత ప్రచారం కల్పించాలన్నారు . ఈ అంశాలకు సంబంధించి తగిన నిబంధనలు రూపొందించేలా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఇటీవల

సూరత్ లో పోలింగ్ జరగకుండానే ఓ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికైన తీరును ప్రస్తావించారు. పిటిషనర్ చేసిన ఈ విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకున్న సుప్రీం ధర్మాసనం ... ఈసీకి నోటీసులు పంపించింది . ఇది కూడా ఎన్నికల ప్రకృతిలో భాగమేనని; దీనిపై ఎన్నికల సంఘం ఎం చెబుతుందో చూద్దామని పేర్కొంది .

పీపుల్స్ యూనియన్ ఫార్ సివిల్ లిబర్టీస్ (PUCL ) వేసిన ప్రజా ప్రయోజన వాజ్యంతో 2013 లో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈవీఎంలలో నోటా (Non of the above ) ఆప్షన్ కల్పించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల్లో ఎవరు నచ్చకపోతే ... ఈ నోటా మెటా నొక్కే సదుపాయం ఉంది. అయితే ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం, నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే చట్ట పరంగా ఎలాంటి ప్రణామాలు ఉండవు . ఇటువంటి సందర్భంలో ఎక్కువగా ఓట్లు వస్తే ఆ అభ్యర్థినే విజేతగా ప్రకటిస్తారు.

---

ఏపీ సీఎం జగన్ పై రాయి దాడి --- మంత్రి ప్రత్తిపాటి

ఏపీ సీఎం జగన్ పై రాయి దాడి ఘటన వ్యవహారంలో తమ అనుమానాలు బలపడుతున్నాయని తెదేపా నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పోలీసుల తీరు అనుమానాలను మరింత పెంచుతోంది. అసలు జగన్ కి తగిలింది రాయా? ఎయిర్ బుల్లెట్టా? అని సందేహం వ్యక్తం చేశారు. దాయాదిపై పోలీసులు ఇంకా ఎందుకు వివరాలు వెల్లడించడం లేదని, జరిగిన పరిణామాలు మొత్తం వైకాపా ప్రచార డ్రామాగానే కనిపిస్తున్నాయన్నారు. ఆ పార్టీకి విధేయులుగా ఉన్న పోలీసులను తక్షణం ఎన్నికల విధుల నుంచి తొలగించాలని, విపక్షాలకు రక్షణ లేకుండా స్వేచ్ఛాయుత ఎన్నికలు ఎలా సాధ్యమని ప్రశ్నించారు . నిస్పాక్షిక ఎన్నికలు జరగకపోతే ప్రజాస్వామ్యానికి మేలేమిటని అన్నారు.

సిబిఐ విచారణ కోరండి : బోండా ఉమా జగన్ కంటికి నిజంగా గాయమైతే, ఆసుపత్రిలో పరీక్షించి, మీడియా సమక్షంలో వివరాలు వెల్లడించాలని తెదేపా నేత, మాజీ ఎమ్మెల్యే నొందా ఉమా అన్నారు. ఈ ఘటనపై విచారణ చేయాలని , మీడియా సమావేశంలో యన మాట్లాడారు. అంతేకాదు సీబీఐ విచారణ చేయాలని కూడా డిమాండ్ చేశారు.

---

అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరచిపోయారా ? రాహుల్ గాంధీ --- కిషన్ రెడ్డి



భారాస హయాం లో రైతులకు అన్ని విధాలుగా అన్యాయం జరిగిందని కేంద్ర మంత్రి తెలంగాణా భాజాపా అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలను నిర్లక్ష్యం చేసిందని హైదరాబాదులో నిర్వహించిన రైతు ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారేటీలతో పాటు, మేనిఫెస్టో పేరుతొ అనేక హామీలు ఇచ్చినట్లు అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు ఎలాంటి ఆర్యాచరణ చేస్తారో చెప్పాలి. దళిత బంధు, గిరిజన బంధు పేరుతొ కేసీఆర్ వెన్నుపోటు పొడిచారు. భారాస సర్కారు అడుగుజాడల్లోనే ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోంది. రూ 2 లక్షల రుణ మాఫీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం దగా చేసిందని, తుక్కు గుడాలో పాట గ్యారెంటీలు పాకాన పెట్టి, కొత్త గ్యారెంటీలు ప్రకటించారు.

# సంభాషణ సంస్కృతం



దుర్గాప్రసాదరావు

**Lesson-10**

**Unit-1**

भविष्यत्काल: / భవిష్యత్కాలం / **Future Tense**

**(స:/సా) పఠిష్యతి (తౌ/తే) పఠిష్యత: ( తే/తా:) పఠిష్యంతి**

(स:) पठिष्यति - ( तौ ) पठिष्यत: - (ते) पठिष्यन्ति

**(త్వం ) పఠిష్యసి (యువాం) పఠిష్యథ: ( యూయం) పఠిష్యథ**

(त्वम्) पठिष्यसि - (युवाम् ) पठिष्यथ: - (यूयम् ) पठिष्यथ

**(అహం) పఠిష్యామి (ఆవాం) పఠిష్యావ: (వయం) పఠిష్యామ:**

(अहम्) पठिष्यामि- (आवाम्) पठिष्याव: - (वयम्) पठिष्याम:

भविष्यत्काल: **ప్రథమపురుష ఏకవచన -ద్వివచన -బహువచనాలు**

**Future Tense III person singular, dual and plural**

(स: / सा ) पठिष्यति = **He /she will read**

(तौ / ते) पठिष्यत: = **They two will read**

(ते/ता: ) पठिष्यन्ति= **They all will read**

भविष्यत्काल: **మధ్యమపురుష ఏకవచన -ద్వివచన -బహువచనాలు**

**Future Tense II person singular, dual and plural**

(त्वम्) पठिष्यसि= **You will read**

(युवाम् ) पठिष्यथ:= **You two will read**

(यूयम् ) पठिष्यथ= **You all will read**

भविष्यत्काल: **ఉత్తమ పురుష ఏకవచన -ద్వివచన -బహువచనాలు**

**Future Tense I person singular-dual and plural**

(अहम्) पठिष्यामि= **I will read**

(आवाम्) पठिष्याव:= **We two will read**

( वयम्) पठिष्याम: = **We all will read.**

**ఈ క్రింది సర్వనామ పదాలను క్రియాపదాలను జత చేసి వాక్యాలు తయారు చెయ్యండి .**

**Singular number** **plural number**

| Singular number | plural number |
|---|---|
| स:/सा | ते / ता: |
| बालक: | बलाका: |
| बालिका | बालिका: |
| भवान् | भवन्त: |
| भवती | भवत्य: |
| /\|\ | /\|\ |

| | |
|---|---|
| **1.**पठिष्यति **(చదువును)** | पठिष्यन्ति **(చదువుదురు )** |
| **2.**लेखिष्यति **(వ్రాయును )** | लेखिष्यन्ति **(వ్రాయుదురు )** |
| **3.**क्रीडिष्यति **(ఆడును )** | क्रीडिष्यन्ति **(ఆడెదరు)** |
| **4.** द्रक्ष्यति **(చూచును )** | द्रक्ष्यन्ति **(చూచెదరు )** |
| **5.** दर्शयिष्यति **(చూపించును )** | दर्शयिष्यन्ति **(చూపించెదరు)** |
| **6.** वदिष्यति **(చెప్పును )** | वदिष्यन्ति **(చెప్పెదరు )** |
| **7.** गमिष्यति **(వెళ్ళును )** | गमिष्यन्ति **(వెళ్ళెదరు )** |
| **8** पास्यति **(త్రాగును )** | पास्यन्ति **(త్రాగెదరు )** |
| **9.** पाययिष्यति **(త్రాగించును )** | पाययिष्यन्ति **(త్రాగించెదరు)** |
| **10.** नर्तिष्यति **(నృత్యము చేయును )** | नर्तिष्यन्ति |
| **11.** गास्यति **(పాడును )** | गास्यन्ति |
| **12.**प्रक्ष्यति **(అడుగును )** | प्रक्ष्यन्ति |
| **13.**नेष्यति **(తీసుకు వెళ్ళును )** | नेष्यन्ति |
| **14.** आनेष्यति **(తీసుకు వచ్చును )** | आनेष्यन्ति |
| **15.** पोषयिष्यति **(పోషించును)** | पोषयिष्यन्ति |

`16. मापयिष्यति  కొలుచుట (scaleతో}  मापयिष्यन्ति
17. तोलयिष्यति  బరువుచూచుట  तोलयिष्यन्ति
18. ज्ञापयिष्यति  జ్ఞాపకం చేయుట  ज्ञापयिष्यन्ति
19. प्रक्षालयिष्यति  (శుభ్రముచేయును )  प्रक्षालयिष्यन्ति
20. करिष्यति  (చేయును)  करिष्यन्ति
21. दास्यति  (ఇచ్చును )  दास्यन्ति
22. पूजयिष्यति  (పూజించును)  पूजयिष्यन्ति

ఈ క్రింది వాక్యాలను సంస్కృతంలో వ్రాయండి .

1. A boy will read a book / బాలుడు పుస్తకము చదువును
2. A girl will write a letter /బాలిక ఉత్తరము వ్రాయును
3. His father will bring books / అతని తండ్రి పుస్తకములు తీసికొని వచ్చును
4. My mother will go to temple and pray to God / నా తల్లి గుడికి వెళ్లి దేవుని ప్రార్థించును
5. We go to the library and bring books/ మేము గ్రంథాలయమునకు వెళ్లి పుస్తకములు తెచ్చెదము
6. They will go home and drink milk/ వారు ఇంటికి వెళ్లి పాలు త్రాగెదరు
7. I and my sister will eat food / నేను నా సోదరి అన్నము తినెదము
8. Teacher will take the students to library/అధ్యాపకుడు విద్యార్థులను గ్రంథాలయమునకు తీసుకోని పోవును.
9. My father and mother will come to my school/ మా అమ్మ నాన్న మా బడికి వచ్చెదరు
10. I shall go home and eat food/ నేను ఇంటికి వెళ్లి అన్నము తిందును .

**Unit – 2**  च = చ ( మరియు / కూడ) and /also/ more over/ for/but etc.,

राम: वनं गतवान्  सीता च गतवती || రాముడు వనములకు వెళ్ళెను సీత కూడ వెళ్ళెను .

स: संस्कृतं न केवलं वदति लिखति च = అతడు సంస్కృతం మాట్లాడడమే కాదు వ్రాయగలడు కూడ.

स: न केवलं पठति किन्तु पाठयति च = అతడు చదవడమే కాదు బోధనకూడ చేయగలడు.

सा क्षीरं तक्रं च विक्रीणाति = she sells milk and butter milk also.

**Unit-3**  संबोधनम् (Vocative case)

ఎవరినైనా పిలిచేటప్పుడు ఈ విధంగా పిలువవలెను .

पुत्र:------------हे पुत्र !  हेपुत्रौ !  हे पुत्रा:

कवि:----------हे कवे !     हे कवी          हे कवय:

भानु: ----------हे भानो   हे भानू           हे भानव:

महिला ------हे महिले   हे महिले          हे महिला :

पुत्री--- हे पुत्रि !   हे पुत्र्यौ: हे पुत्र्य:

मित्रम् --- हे मित्र ! -- हे मित्रे -- हे मित्राणि

**గమనిక :- మిత్ర శబ్దం స్నేహితుడు అనే అర్థంలో నపుంసకలింగంలో ఉంటుంది .**
**ఒకవేళ పుంలింగంలో మిత్ర: అని ఉంటే ఆపదానికి సూర్యుడు అని అర్థం .**
**మనం సంబోధనలో** भो---अयि – हे **అనే పదాలు కూడ వాడుకోవచ్చు . ఉదా :--**
भो पुत्र---अयि पुत्र **ముదలైనవి .**

**Unit-4**     अत: **(అత:) = అందువలన as / because / that is why/so/ so that**

मम बुभुक्षा नास्ति अत: अन्नं न खादामि = **నాకు ఆకలి లేదు అందువల్ల అన్నం తినను . I don't take food as I am not hungry.**
दीप : नास्ति अत: स: न पठति | **దీపం లేదు అందువల్ల అతడు చదవడం లేదు.**
**There is no light that is why he is not reading.**
अद्य कळाशालाया: विराम: अत: सा चलनचित्रं पश्यति = **నేడు కాలేజికి సెలవు , అందువల్ల ఆమె సినిమా చూస్తోంది. There is holiday for college so she viewing cinema.**

**SANSKRIT SLOKA : – 10. ఇది కంఠస్థం చెయ్యండి .**

एकाकी जायते जन्तु: एकाकी म्रियते तथा |
स्वेनैव ह्यनुभूयेते स्वकृते सुकृतदुष्कृते ||

**ఏకాకీ జాయతే జంతు: ఏకాకీ మ్రియతే తథా**
**స్వేనైవ హ్యనుభూయేతే స్వకృతే సుకృతదుష్కృతే**
**( రచయిత:- డాక్టర్ . ధూళిపాల అర్కసోమయాజి )**
**ప్రతిజీవి ఒంటరిగానే జన్మిస్తుంది . ఒంటరిగానే మరణిస్తుంది . తాను చేసిన పాపపుణ్యముల ఫలితం తానే స్వయంగా అనుభవిస్తుంది**

# భావోద్వేగాలను అదుపులో పెట్టుకోకపోతే

మహాభారతంలో కౌరవ పాండవులకు ఆయుధ విద్యనందించి అస్త్రగురువుగా ప్రసిద్ధుడైన ద్రోణుని కుమారుడు అశ్వత్థామ. అత్యంత శక్తివంతుడు, నైపుణ్యం కలవాడే అయినా భావోద్వేగాలను అదుపుచేసుకోలేక ఒక ఉగ్రవాదిగా చరిత్రలో నిలిచిపోయాడు. కామక్రోధాలకు వశుడై, ఆవేశపరుడై, రాక్షసావేశంతో, అర్ధరాత్రి అందరూ ఆదమరచి నిద్రిస్తుండగా, ప్రత్యర్థులనే కాక నోరులేని మూగ జీవాలను సైతం నిర్దాక్షిణ్యంగా అమానుషంగా సంహరించిన అమానవీయతను అశ్వత్థామలో చూస్తాము. సాధనతో విద్యాధికుడైన అర్జునునిపై మాత్సర్యాన్ని పెంచుకున్నాడు. తండ్రి అస్త్ర గురువు కాబట్టి అర్హత లేకున్నా బ్రహ్మాస్త్రంలాంటి శక్తివంతమైన విద్యారహస్యాలను పొందాడు. దీనితో మాత్సర్య పూరితుడు, అయోగ్యుడు, ఆవేశపరుడు, క్రోధస్వభావి అయిన అశ్వత్థామ అహంకారం ద్విగుణీకృతమైంది. ఆవేశపూరితులైన వ్యక్తులు సాధారణంగా ఎదుటివారి దోషాలను విమర్శించడంలో ముందుంటారు. తమలోని దోషాలను దాచుకుంటారు. అయితే అసంతృప్తి, ఆవేశం, ఆగ్రహం వచ్చినప్పుడు తమ భావోద్వేగాలను దాచుకోలేని కారణంగా స్వపరభేదం లేకుండా విమర్శిస్తారు లేదా ప్రశంసిస్తారు. ఉదాహరణగా ఉత్తరగోగ్రహణ సందర్భంలో ద్రోణుడు అర్జునుని ప్రశంసించడం దుర్యోధనునికి కోపకారణమై గురువును దూషిస్తాడు. దానితో స్వతహాగా అర్జునునిపై తనకు మాత్సర్యం ఉన్నా కౌరవపక్ష దురాగతాలను విమర్శిస్తూ అర్జునుని గుణగణాలను అశ్వత్థామ ప్రశంసించడం కనిపిస్తుంది. రాయబార ఘట్టంలో కూడా తన ఆవేశాన్ని అదుపులో పెట్టుకోకుండా సభలో కౌరవులను విమర్శ చేయడం కనిపిస్తుంది. భావావేశాలు అదుపులో లేని కారణంగా... ఒక్కొక్కసారి తమను తాము నిందించుకునే సందర్భాలూ ఉంటాయి. యుద్ధ సమయంలో ప్రయోపవేశంలో అసువులు బాసిన ద్రోణుని తలను అందరూ చూస్తుండగానే దృష్టద్యుమ్నుడు నరికివేస్తాడు. అప్పుడు అపరిమితమైన ఆవేదన, బాధ, ఆవేశం పొందిన అశ్వత్థామ "నాదివ్యాస్త్రంబులు బాహాదర్పము నింక కాల్పనా" అంటూ రోదిస్తాడు. నా ముందే నా తండ్రి తలను ఖండించారే అని విలపిస్తాడు. వెంటనే ఆవేశంతో కృష్ణుని, పాండవులను హతం చేస్తానని నారాయణాస్త్రం ప్రయోగిస్తాడు. అది కృష్ణుని మంత్రాంగంచే నిర్వీర్యం కావడంతో క్రుంగిపోతాడు. అవమానాగ్ని దహించివేయగా అతని మనస్సులో వైరాగ్యం పొడసూపగా రథాన్ని దిగి, అస్త్రశస్త్రాలు విసర్జించి, యుద్ధరంగం నుండి వెళ్ళిపోతాడు. ఇది భావోద్వేగాలను అదుపు చేసుకోలేకపోవడం వల్ల కలిగిన మానసిక స్థితి. నిజానికి కర్ణుని వీరత్వాన్ని, అశ్వత్థామ దివ్యాస్త్రవైభవాన్ని నమ్ముకొని దుర్యోధనుడు రణయజ్ఞాన్ని ఆరంభించాడు. అయితే యుద్ధంలో భీష్ముడు, ద్రోణుడు పడిపోగా, దుశ్శాసనుని దారుణ మరణాన్ని చూచాక, కర్ణార్జునుల

ద్వంద్వయుద్ధాన్ని పరిశీలించిన పిమ్మట కౌరవ విజయం అసంభవమనే నిర్ణయానికి వస్తాడు, అశ్వత్థామ. అప్పుడు తన ఆవేశాన్ని తగ్గించుకొని దుర్యోధనుని వద్దకు వెళ్లి చాలా అనునయంగా ఈర్ష్య అసూయలు మాని సంధిచేసుకొమ్మని చెపుతాడు. చచ్చి సాధించేది ఏమీ లేదు. బ్రతికి యుండిన శుభములు బడయవచ్చు అంటూ ఉపదేశిస్తాడు. కాకపోతే ఆ సమయంలో ఆ బోధలు ఫలితాన్ని ఇవ్వలేదు. యుద్ధభూమిలో తొడలు విరిగి ఒంటరిగా నెత్తుటి మడుగులో పడి ఉన్న దుర్యోధనుని చూడగానే తన ఆవేశం మళ్ళీ ఉప్పొంగింది. ఇన్ని దినాలుగా తమను పోషించిన దుర్యోధనునిపై అభిమానం, తన తండ్రిని చంపిన పాంచాలురపై కోపం ఉప్పెనలా ముంచుకు రాగా సాధ్యాసాధ్యాలను మరచి పాంచాల, పాండవాళిని కృష్ణునితో సహా సంహరిస్తానని ప్రతిజ్ఞ చేస్తాడు. ఆవేశంలో మాటదూలడం సహజమే కాని దానిని నిలుపుకోవడం అత్యంత గహనం. తనకు కృపుడు, కృతవర్మ తప్ప సహాయకులు లేరు. ఎదుటివారు బలమైన వారు... విజయ గర్వంతో ఉత్సాహంతో ఢీకొట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. సమయ నిర్దేశనమూ ఉన్నది. దుర్యోధనుడు నెత్తుటి మడుగులో చివరి క్షణాలు లెక్కపెడుతూ ఉన్నాడు. అతడు మరణించేవరకే తాను వారిని సంహరించాలి. అప్పుడే తన విజయానికి సార్థకత. దుర్యోధనుని మరణం పిమ్మట సాధించిన విజయం నిరర్థక విజయమే. లక్ష్యం ఉన్నతమైనదే కాదు... అత్యంత క్లిష్టమైనది. బలవంతులైన పాండవ సైన్యాన్ని ఎదుర్కోవడం అంటే అగ్నికీలల మధ్య పదునైన కత్తి అంచుపై పయనిస్తున్నట్లు. ఆవేశంలో నిర్ణయం తీసుకోవడం వేరు దానిని అమలు పరచడంలో పడే ఇబ్బంది వేరు. రహదారి గుండా సాధించలేని దానిని సాధించేందుకు అడ్డదారులు వెతుక్కోవలసిందే. అంతులేని ఆలోచనలు ఒకవైపు, సాధించాలనే ఆవేశంతో కూడిన ఆతృత మరొకవైపు. క్షణక్షణం ఆవేదనాభరితమై నిదురకు దూరమైన తనకు ఎదురుగా ఒక గుడ్లగూబ నిశ్శబ్దంగా చెట్టుపై నిద్రిస్తున్న కాకుల గొంతులు కొరకడం, ఈకలు పెరకడం, పొట్టలు చీల్చడం కనిపించింది. ఆ హింసాకాండ తనకు కర్తవ్యాన్ని బోధిస్తున్నట్లుగా అనిపించింది. నిశ్చయానికి వచ్చిన మనసులో అలజడి ఉపశమించింది. పద్ధతి ఏదైనా ఫలితమే ముఖ్యం అనే నిర్ణయం బలపడింది. వ్యూహం నిశ్చయమయింది. ఆ వ్యూహాన్ని అమలుపరచడంతో ఎన్ని ప్రతిబంధకాలెదురైనా అధిగమించాలనే నిర్ణయం తీసుకున్నాడు. కష్టనష్టాలను భరించాలని నిశ్చయించాడు. కసితో కూడిన ఉన్మత్తత ఆవరించిన ఉన్మాదిగా మారాడు.

అయినా అంతరంగంలో ఏదో సంఘర్షణ. చేసేది అకృత్యం అనే భావన తన అంతరంగంలో పీడిస్తున్నది. దానిని అధిగమించిన కసి, ఆవేశం, రాజుకిచ్చిన మాట తనలో ఉత్సాహాన్ని నింపి నడిపిస్తున్నాయి. అంత పెద్ద సేనావాహినితోనే గెలవడం సాధ్యపడలేదు ఉన్న ముగ్గురం పాండవులను ఎదుర్కొనగలమా? తనలో అనుమానం. గుడ్లగూబ ఉపదేశంతో ఉత్సాహం కలిగినా పాపభయం, పరాజయ భయం తనను వెనుకకు లాగుతున్నాయి. అంతరంగంలో ద్వైదీభావనల మధ్య సంఘర్షణ... ధర్మాధర్మ వివేచన... ఆవేశ కావేశాలు ఇలా మనస్సనే జలధిని మథిస్తూనే ఉన్నాయి. మనోభూమికపై ఎన్నో వర్ణ చిత్రాలు.... చివరగా ఈశ్వరధ్యానం చేయడంతో■

శివానుగ్రహం కలిగిన భావన... దానితో ఏమైనా పాండవులను అంతమొందిస్తాననే నిర్ణయం... దానితో అలజడి తగ్గి నిమ్మళించిన మనస్సులో సంఘర్షణ జారిపోయి కార్యాచరణకు పురికొల్పింది. పర్యవసానాలను గూర్చిన పట్టింపులేదు... లక్ష్యం ఒక్కటే తనముందు కదలాడుతున్నది.

పగ ప్రతీకారేచ్ఛ రాక్షసావేశంతో జతకట్టగా... పాండవ శిబిరం పీనుగుల పెంటగా మారింది. నిద్రలో ఉన్న యోధులతో సహా నోరులేని జీవాలు మరణించాయి. దుర్యోధనునికి విషయం చెప్పాడు...




అప్పుడు శాంతించిన ఆవేశం భయాన్ని ఆశ్రయించింది. పగ చల్లారినా ప్రాణభయం వెన్నాడింది. క్రోధావేశాలు చల్లారిన పిమ్మట ధైర్యమూ ముఖం చాటేస్తుంది. భయంతో వణికిపోతూ వ్యాసాశ్రమానికి పరుగులు తీసాడు.

వెన్నంటి వచ్చిన భీమార్జునులను చూచి ప్రయోగించడమే కాని దాని ప్రభావం కాని ఉపసంహారం కాని తెలియని లోకకంటకమైన బ్రహ్మశిరోనామకాస్త్రాన్ని ప్రయోగించాడు. చివరగా తన శిరోమణిని ఇచ్చి ద్రౌపది దయాభిక్షతో ప్రాణావశిష్టుడై తపోభూమికి వెళ్ళడం జరుగుతుంది.

ఒక ఉగ్రవాది మానవబాంబుగా మారి జాతి సంపదను నాశనం చేసిన విధానం అశ్వత్థామలో మనకు కనిపిస్తుంది. జన్మతః బ్రాహ్మణుడై, ఆ వృత్తికి దూరంగా క్షాత్ర ప్రవృత్తిని వృత్తిగా స్వీకరించి ధర్మాధర్మ వివక్షకు దూరంగా, వివేకహీనుడై, భావోద్వేగాలపై పట్టులేక, ఆవేశకావేశాలతో భ్రష్టుడైన ఒక వ్యక్తి జీవితాన్ని అశ్వత్థామ జీవితం ప్రతిబింబిస్తుంది.

- పాలకుర్తి ఉమ

# మహాభారతంలో కుంతి



పాలకుర్తి రామమూర్తి

మానవ జీవితం పలు సంఘటనల సమాహారం. మన ప్రమేయం ఉన్నా లేకున్నా కొన్ని సమయాలలో అనాలోచితంగా, అసంకల్పితంగా ఆయా సంఘటనలో మనమూ పాత్రధారుల మౌతాము. ఆయా సంఘటనలలో మనమెలా ప్రవర్తిస్తామనేదే మన జీవితాన్ని మాత్రమే కాక మొత్తం సమాజాన్ని ప్రభావితం చేయవచ్చు.. భావితరాలకు ఒక పాఠాన్నీ నేర్పవచ్చు. నిజానికి జీవితం అనేది ఒక నాటక రంగం లాంటిది. దాని దర్శకుడు చాలా సమర్ధత గలిగినవాడు. ఎవరెవరికి వారి వారి సామర్ధ్యాన్ని బట్టి పాత్రలను నిర్ణయిస్తాడు. సమర్ధులై బాగా నటించే వారికి కష్టతరమైన పాత్రలు ఇస్తాడట.

కుంతి యదువంశానికి చెందిన శూరుడు అనే రాజు కుమార్తె. ఆమె పేరు పృథ. ఆమె వసుదేవుని సోదరి. చిన్నప్పుడే ఆమె కుంతి భోజునికి దత్తపుత్రిక అయింది. దానితో ఆమె పేరు కుంతిగా మారింది. అల్లారు ముద్దుగా, అతి గారాబంగా కుంతి భోజుని అంతఃపురంలో పెరిగినా చదువు నేర్చింది.. పెద్దల పట్ల వినయ విధేయతలు అలవరచుకున్నది. ఓర్పు, సహనం, నేర్పులను, ఎదుటి వారిని గౌరవించడం సంతరించుకున్నది.

జీవితం సాఫీగా జరిగిపోతున్న వేళ ఆమె జీవితంలో ఒక విచిత్ర సంఘటన జరిగింది. అతి కోపానికి మారుపేరైన దుర్వాస



మహాముని ఒకనాడు కుంతి భోజుని వద్దకు అతిథిగా వచ్చి ఒక సంవత్సర కాలం ఉన్నాడు. ఆయనకు సపర్యలు చేసేందుకు పరిచారికలను నియమిస్తే.. దుర్వాసునికి ఆగ్రహం రావచ్చు. అందుకే దుర్వాసునికి అవసరమైన సేవలు అందించే బాధ్యతా నిర్వహణను కుంతికి అప్పగించాడు. దీనివల్ల రెండు ప్రయోజనాలు ఉన్నాయి. ఒకటి కుంతికి ఆ మహర్షియొక్క ఆశీస్సులు లభిస్తాయి. రెండవది అత్యంత జాగరూకతతో నిర్వహించాల్సిన కార్యం కాబట్టి ఆమెకు ఆ సహనం, నిర్వహణా దక్షత అలవడుతాయి. అవి రేపు వివాహమయ్యాక అత్తవారింటిలో ఉపయోగపడతాయి.

కుంతి కూడా అత్యంత శ్రద్ధాసక్తులతో, భయ భక్తులతో దుర్వాసుని సేవించింది. ఆయన కూడా ఆనందించి ఆమెకు ఒక మంత్రాన్ని ఉపదేశించాడు. మంత్రోపదేశం వేళ ఆమెతో "నీవు ఈ మంత్రంతో ఏ దేవతను ఆహ్వానిస్తావో ఆ దేవత వల్ల పుత్రుడు జన్మిస్తాడు" అని

చెప్పి వెళ్ళాడు. ఈ సంఘటనయే ఆమె జీవితాన్ని ఒక మలుపు తిప్పింది.

ఒకనాడు సూర్యోదయ వేళ కుంతి ఉదయిస్తున్న సూర్యబింబాన్ని చూచి పరవశించి.. ఆ దివ్యమంత్రాన్ని ధ్యానించి సూర్యుని ఆహ్వానించింది. ఆకతాయిగా పరిణామాలను ఆలోచించకుండా ఆమె ఆహ్వానించగానే, మంత్ర ప్రభావంతో సూర్యుడు ఆమె ముందు ప్రత్యక్షమయ్యాడు. ఆమె తన తప్పిదాన్ని తెలుసుకొని వారించినా సూర్యుడు ఆమెకు కన్యాత్వం చెడని వరంతో సహా మరికొన్ని వరాలిచ్చి ఆమెను సంగమానికి ఒప్పించాడు. కుంతీ సూర్యుల సమాగమం జరిగింది. ఫలితంగా ఆమె గర్భవతి అయింది.. సహజ కవచ కుండలాలతో కుమారుడు జన్మించాడు. ఇక్కడిదాకా బాగానే ఉన్నది.. కాని ఇప్పుడేం చేయాలన్నదే సమస్య..

ప్రకృతిలో స్త్రీపురుష సమాగంలో ఇరువురూ భాగస్వాములే.. అది తప్పయినా ఒప్పయినా ఇరువురి బాధ్యతా సమమే. కాని పర్యవసానం స్త్రీకే అధికంగా ఉంటుంది. పురుషుడు తనపై మరక పడకుండా తప్పుకుంటాడు.. కాని స్త్రీకి ఆ తప్పును కప్పిపుచ్చుకోవడం సాధ్యపడదు. అంతేకాదు, తల్లిదండ్రుల పరువు ప్రతిష్ఠలు కూడా ఇందులో ఉంటాయి. ఈ స్థితిలో బాధ్యురాలయిన స్త్రీ ముందు నాలుగు మార్గాలు ఉంటాయి. ఒకటి ఆత్మహత్యను చేసుకోవడం.. రెండవది.. పుట్టిన బిడ్డను కుప్పతొట్టిలో పడవేసి చేతులు దులుపుకోవడం... మూడు పుట్టిన శిశువును హత్య చేయడం... నాలుగవది ఎవరేమనుకున్నా.. లోకాపవాదాన్ని పట్టించుకోకుండా ఆ బిడ్డను పెంచి పోషించడం.

ఇక్కడే ఆమెలో అంతస్సంఘర్షణ.. పసికందును పారవేయాలా? లోకాపవాదాన్ని భరించాలా? రెంటిలో ఆమె మొదటి మార్గాన్నే ఎన్నుకున్నది. పరువు ప్రతిష్ఠల కోసం ఎంతటి కష్టాన్నైనా, దుఃఖాన్నైనా చిరునవ్వుతో భరించాలి.. అన్న సూక్తిని ఆదరించింది. భవితపై ఆశతో జీవించాలి.. ఎదురయ్యే కష్టాలను.. కసితో అధిగమించాలి.. సాధన చేయాలి.. పోరాడాలి.. అంతేకాని భయపడినా, బాధపడినా ఈ ప్రపంచం మనలను దూరంగా విసిరివేస్తుంది. సూర్యుని నుండి ఆమెకు ఏ విధమైన సహాయమూ లభించదు... తానే తన జీవితాన్ని సరిచేసుకోవాలి. తలిదండ్రుల పరువు ప్రతిష్ఠలను కాపాడాలి. అందుకే గుండెను రాయి చేసుకొని బిడ్డను మందసంలో పెట్టి గంగానదిలో వదిలింది. తన జీవితంలో పడిన మరకను పూర్తిగా కడుక్కోలేక పోయినా మరిచిపోయే ప్రయత్నం చేసింది.

కాలగతిలో ఆమె పాండురాజును వివాహమాడింది. కౌరవ వంశానికి కోడలుగా.. హస్తినలో అడుగుపెట్టింది. కొంతకాలం భర్తతో ఆనందించినా.. శల్యుని చెల్లెలైన మాద్రిని పాండురాజు పెండ్లాడంతో, సవతి రూపంలో ఆమెను మరొక అవాంతరం పలకరించింది. ఏ బంధంలోనైతే అర్థం చేసుకునే మనసు, క్షమించే గుణం ఉంటుందో ఆ బంధం అర్థవంతమౌతుంది.. చిరకాలం నిలుస్తుంది. దీనికి ప్రత్యక్ష ఉదాహరణయే... మాద్రి పట్ల ద్వేషాన్ని పెంచుకోకుండా సోదరిగా భావించి తన జీవితంలోకి ఆహ్వానించడం.

జీవితం నిజానికి ప్రవాహం లాంటిది. ఎక్కడా స్థిరంగా ఉండదు. అలాగే.. కుంతి జీవితంలో మరొక తుఫాను పలకరించింది. పాండురాజు శాపగ్రస్తుడయ్యాడు. స్త్రీ సంగమం వల్ల మృత్యువు మ్రింగేస్తుందని ముని

శాపం. రాజ్యభోగాలు, యౌవన సుఖాలతో సాఫీగా సాగే జీవితాన్ని ముని శాపం కుదిపివేసింది. అటు కుంతి గాని మాద్రి గాని అప్పటికి సంతానవతులు కాలేదు. శాపకారణంగా వారు శతశృంగ పర్వతానికి వెళ్ళి ముని వృత్తిలో బ్రతకసాగారు.

ఇప్పుడు పాండురాజులో మరొక కోరిక.. తనకు సంతానం కావాలని.. భర్త కోరిక మేరకు.. తనకు దుర్వాసుడు అనుగ్రహించిన మంత్రాన్ని తిరిగి ధ్యానించి.. ధర్మజ, భీమార్జునులను సంతానంగా పొందింది. అలాగే మాద్రికి ఆ మంత్రాన్ని ఉపదేశించి ఆమె కూడా సంతానాన్ని పొందేందుకు సహకరించింది. ఇక్కడ ఒక విషయాన్ని గుర్తించాలి. కారణాలేవయినా .. కుంతి తాను వివాహానికి పూర్వమే ఆ మంత్ర పభావంతో కర్ణుడిని ప్రసవించిన విషయాన్ని పాండురాజుకు చెప్పలేదు..

ఆ సమయంలో మరొక ప్రమాదం వారిని చుట్టింది. ఒకనాడు పాండురాజు ఆపుకోలేని తమకంతో మాద్రితో సంగమించి.. మరణించాడు. భర్త మరణానికి తానే బాధ్యురాలననే భావనతో మాద్రి సహగమనం చేసింది. అయిదుగురు పిల్లలను పెంచే బాధ్యతతో, కుంతి ఒంటరిగా శతశృంగంలో మిగిలిపోయింది. ఆ సమయంలో ఏం చేయాలి? ఎక్కడికి పోవాలి? అయోమయ స్థితిలో పడిన ఆమె ముందు మూడు మార్గాలు ఉన్నాయి. ఒకటి పిల్లలను తీసుకొని తన పుట్టింటికి వెళ్ళాలి.. వెళితే వారు ఆదరిస్తారేమో కాని... వారక్కడ పాండురాజు వారసులుగా పెరగరు కదా... ఒకరి దయా దాక్షిణ్యాలపై ఆధారపడి.. బ్రతకాలి. ఇది ఆమెకు ఇష్టం కానిది.. ఇక రెండవ మార్గం.. శతశృంగంపైనే మునుల సాహచర్యంలో ఉండిపోవడం.. దాని వల్ల ప్రయోజనం? తన సంతానం అనామకులుగా మౌనులుగా జీవించడం... రాచబిడ్డలు అనామకులుగా ఉండడం ఆమె సహించదు.. మరి మూడవ మార్గం.. హస్తినకు వెళ్ళడం.. అది తమ రాజ్యం.. అక్కడ రాజకుమారులుగా తన సంతానం.. రాజ విద్యలు నేర్వడం జరుగుతుంది. వారి జీవితానికి సార్థకత కలుగుతుంది.. తన జీవితమూ చరితార్థమౌతుంది. అక్కడికి వెళితే ఏం జరుగుతుందో ఏమో అనే భయంకన్నా..అక్కడ ఏం జరిగినా అప్పుడు చూసుకుందాము.. అనే ధైర్యమే తెగువ నిస్తుంది. ఆ సాహసమే .. విజయాన్నిస్తుంది. రేపు సాధించాల్సిన విజయానికి ఈ రోజు ప్రాతిపదిక కావాలి. అందుకే లోతుగా ఆలోచించి.. హస్తినకు వెళ్ళేందుకే నిర్ణయించింది.

హస్తినకు వెళితే.. బావగారయిన ధృతరాష్ట్రుడు... ఆదరిస్తాడా? పాండురాజు శాపగ్రస్తుడయ్యాడనే విషయం వారికి తెలుసు.. ఇప్పుడు అయిదుగురు పిలలతో వెళితే... వీరంతా వరప్రసాదంగా పాండురాజు కుమారులేనని చెపితే ప్రజలు నమ్ముతారా? సేవకులు, బంధువులను తానెలా నమ్మించగలదు? పాండురాజు జీవించి ఉంటే పరిస్థితి వేరుగా ఉంటుంది.. తనను తన సంతానాన్ని కౌరవులు, బంధుమిత్రులు చులకనగా చూస్తారా? ఇవన్నీ ప్రశ్నలే. జీవితంలో గెలుస్తామా ఓడిపోతామా అనే విచికిత్స ముఖ్యమైనది కాదు.. సరైన దారిలో గమ్యంవైపు మన ప్రయాణం సాగుతున్నదా లేదా అనేదే ముఖ్యమైనది. గెలుపు అనేది ఒక సంఘటన మాత్రమే కాని ప్రయత్నం అనేది ఒక ఉత్సవం... ప్రయత్నాన్ని ఆస్వాదించడంలోనే ఆనందం ఉన్నది. ఫలితం ముఖ్యమే అయినా ప్రక్రియ దాని-

కన్నా విలువైనది. అందుకే శతశృంగంలో ఉండే పలువురు మునులను వెంట తీసుకొని హస్తినకు కుమారులతో సహా వెళ్ళింది.

ఇక్కడ ఒక విషయాన్ని గుర్తించాలి. హస్తినకు వెళ్ళడం వల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉన్నాయి. తామక్కడ ఉంటే.. రాజ్యంపై తమ హక్కును అనుక్షణం పెద్దలకు, ప్రజలకు గుర్తుచేసినట్లవుతుంది. పాండురాజు ప్రజారంజకంగా పాలించాడు. వారంతా తమను ఆదరించే అవకాశం ఉన్నది. భీష్ముడు, విదురుడు లోకజ్ఞులు, ధర్మం తెలిసినవారు. ధృతరాష్ట్ర, పాండురాజుల నైజం తెలిసినవారు. వారి సానుభూతిని సంపాదించవచ్చు. వారి వల్ల న్యాయం జరిగే అవకాశం ఉన్నది. పాండవుల భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉండాలి అంటే తాము హస్తినలోనే ఉండాలి.. అది కష్టమైనా.. ఇష్టమైనా.. భరించాల్సిందే. అందుకే అంటారు.. వ్యక్తి తాను ఎక్కడ ఉండాలనేది వివేకం చెపుతుందట.. ఎలా ఉండాలి అనేది అనుభవం చెపుతుందట.. ఎందుకు అక్కడ ఉండాలి అనేది అవసరం చెపుతుందట.

జీవితం ఎప్పుడూ ఊహించని పరిణామాలను అందిస్తుంది. అవి మనకంగీకారం కావచ్చు, కాకపోనూ వచ్చు. ఏం జరిగినా.. దానిని ఆమోదించడం, దానిని ఆనందించడం ఉత్తమం. అంతేకాదు, నమ్మిన మార్గం మనకు విజయాన్ని ప్రసాదిస్తుందనే బలమైన విశ్వాసం కూడా పెంచుకోవడం అవసరమే. అదే మన ప్రయాణాన్ని సౌకర్యవంతం చేస్తుంది. గమ్యానికి చేరుస్తుంది. ఒకవేళ ఆ ప్రయత్నంలో తాను ఓడిపోతే... ఓటమి ఎదురైంది అంటే.. ప్రక్రియలో ఏమైనా లొసగులు కనిపిస్తే సరిచేసుకొని ప్రయత్నాన్ని మరింత శ్రద్ధగా.. పట్టుదలగా చేయమనే కాని దానిని విడిచిపెట్టమని కాదు.

ఉన్నతమైన కార్యాన్ని సాధించాలి అంటే.. భూతకాలాన్ని పట్టుకొని వ్రేలాడ కూడదు. నిన్నటి భయాలను పట్టించుకుంటే ఈ రోజు పోరాడలేము. ఈ రోజు పోరాడకుంటే రేపు విజయాన్ని సాధించలేము. భయపడుతూ చేసే పోరాటం అపజయాన్నిస్తుంది. గెలవాలంటే ఓటమి భయాన్ని వదలి ప్రయత్నించాలి.

ఆనందం ఎవరూ అమ్మేదీ కాదు.. కష్టం ఎవరూ కొనేదీ కాదు.. జీవిత గమనంలో ఎదురయ్యే అనుభవాలే కష్ట సుఖాలు. దానిని నమ్మినది కాబట్టే ధీర గంభీర మూర్తియై కొడుకులతో కూడా హస్తినలో చేరింది. తన కుమారుల బాగోగులను తీర్చిదిద్దే బాధ్యతను అక్కడి పెద్దల చేతులలో సవినయంగా పెట్టింది. కౌరవుల అసూయాద్వేషాలు అవగాహన చేసుకున్నది. అంతేకాదు, తన సంతానం యొక్క శక్తిసామర్థ్యాలు, గుణగణాలు తనకు తెలుసు.. పాండురాజు పట్ల ప్రజల కున్న ఆదరణ కూడా తానెరుంగును.. అయినా.. తాము అప్రమత్తంగా ఉండాలని భావించింది. త్వరలోనే పాండవులు కూడా తమ విద్యాబుద్ధులతో, సత్ప్రవర్తనతో అందరి మన్ననలను పొందారు.

కుమారాస్త్ర విద్యాప్రదర్శన జరుగుతున్న సమయంలో.. కర్ణుని ప్రవేశం.. ఆమె జీవితాన్ని మరొక్కమారు కుదిపివేసింది. పాత గాయం కెలికినట్లయింది. అర్జునుని విలువిద్యా నైపుణ్యాన్ని ప్రేక్షకులు పొగుడుతూ ఉంటే ఆనందించింది.. అదే సమయంలో కర్ణుని ప్రవేశాన్ని చూచి అతనిని గుర్తించిన ఆమెలో సంఘర్షణ. మనసు అల్లకల్లోలమైంది.. పైకి చెప్పుకోలేదు.. ద్రిగమింగుకోనూలేదు.

జూదంలో ఓడిన పాండవులు అడవికి వెళుతూ.. తనకు నమస్కరించిన సమయంలో.. "దుర్వ్యసనశీలురైన మిమ్మల్ని చూడక ముందే మీ తండ్రి స్వర్గానికి వెళ్ళాడు" అంటూ తన అసహనాన్ని వెళ్ళగ్రక్కింది. అంతేకాదు, వారితో పాటుగా తానూ అరణ్యానికి వెళితే హస్తినలో వారిని జ్ఞాపకం చేసేవారు ఎవరూ ఉండరనే ఉద్దేశ్యంతోనే విదురుని ఇంట్లో ఉండిపోయింది. మనం నేతగా ఉండాలి అంటే ఎప్పుడూ మన పేరు జనాల నాలుకలపై నానుతూనే ఉండాలి. పొలంలో పంటను వేస్తాము. ఆ పంట వెంట కొన్ని కలుపు మొక్కలు కూడా పెరుగుతాయి. ఆ కలుపు మొక్కలను ఏరివేసి పంటను రక్షించుకుంటామే కాని పొలాన్ని వదిలి వెళ్ళిపోతామా? అదే కుంతి మానసిక పరిణతి. తమ జీవితంలో సమస్యలు వస్తున్నాయి. వాటిని అధిగమిస్తూ వెళ్ళాలే కాని హస్తినను వదిలి వెళ్ళడం సమంజసం కాదు.

శ్రీ కృష్ణుడు రాయబారిగా వచ్చి వెళ్ళే సమయంలో.. కుంతి తన కుమారులకు చెప్పమంటూ.. "రాజకుమారులు ఎప్పుడూ నిప్పులుగా ఉండాలే కాని బొగ్గులుగా మారకూడదు" అంటుంది. అది ఆమె లోని వీరమాతను జాగృతపరచే కోణం.

ఆమె జీవితంలో ఎదురైన మరొక బాధాకరమైన సన్నివేశం.. కర్ణుని వద్దకు వెళ్ళి తాను కర్ణుని తల్లిని అని చెప్పుకోవడం. ఏ తల్లికైనా తన కుమారుని వద్దకు వెళ్ళి నేను నీ తల్లిని అని చెప్పుకోవడం కన్నా ఘోరమైన శిక్ష ఉంటుందా? ఎంతో మానసిక సంఘర్షణను అనుభవించిన కుంతి కర్ణుడుని పాండవ పక్షంలో చేరమని చెప్పడం జరుగుతుంది. కర్ణ - అర్జునులలో ఒక్కరే ఉంటారని కర్ణుడు చెప్పినప్పుడు తాననుభవించిన బాధ అపరిమితం.

మహాభారత యుద్ధం ఆమెకు రెండు విధాలయిన అనుభూతులను మిగిల్చింది. ఒకవైపు.. పాండవుల విజయం పట్ల ఆనందం.. మరొకవైపు కర్ణుని మృతిపట్ల విషాదం.. అంతే కాదు.. కర్ణుడు తన పెద్ద కుమారుడని ధర్మరాజుకు చెప్పే సమయంలో ఆమె లోని వ్యథ వర్ణనాతీతం. ఆ బాధలోనే ఆమె రాజమాతగా రాజభోగాలను కూడా విసర్జించి ధృతరాష్ట్రాదులతో అరణ్యానికి వెళ్ళింది.

ఈ నేపథ్యంలో కుంతి వ్యక్తిత్వాన్ని పరిశీలిస్తే.. ఒక వెలుగుతున్న దీపంతో ఆమె వ్యక్తిత్వాన్ని పోల్చవచ్చు. ఆమె కష్టాలనే గుడిసెలో ఉన్నా.. సుఖాలనే భవంతిలో ఉన్నా ఒకే విధమైన వెలుగుతో ప్రకాశించింది. ఆమె జీవితంలో ఎన్నో ఒడుదొడుకులు, ఎన్నో మలుపులు, వ్యధలు.. సుఖాలకన్నా బాధలే ఆమె జీవితంలో చుట్టాలయ్యాయి. అయినా గాంభీర్యాన్ని విడనాడలేదు. ధైర్యాన్ని కోల్పోలేదు.

శత్రువు బాధపడాలి అంటే నీవు ఆనందంగా ఉండాలి అంటారు.. నొప్పితో పోరాడిన స్త్రీ మాత్రమే తల్లి అవుతుంది. చీకటితో పోరాడితేనే ప్రకాశం, వెలుగు చూస్తుంది. ఎంతో పోరాడితేనే గొంగడిపురుగు సీతాకోక చిలుక అవుతుంది. మట్టితో పోరాడితేనే విత్తనం మొక్కగా ఎదుగుతుంది. అలాగే కష్టాలనెదిరించి పోరాడిన వారికే విజయం బానిస అవుతుంది. కుంతి జీవితమూ అలాంటిదే.. తాను సుఖపడినదానికన్నా కష్టపడిన కాలమే ఎక్కువ. అయినా కష్టాలకు తలవంచకుండా తన శక్తిమేరకు ఎదిరించి తన కంటూ చరిత్రలో ఒక పుటను ఏర్పరుచుకున్నది. ఆ స్ఫూర్తిని ప్రతి వ్యక్తీ పొందాలని ఆశిస్తూ..

పాలకుర్తి రామమూర్తి

# మాతృదేవోభవ

శ్రీమతి వి.నిర్మల

మనం ప్రేమలోంచి పుట్టాం. ఆ ప్రేమే 'తల్లి' మనం ఎలా బతకాలో తెలిపే జీవన గ్రంథం.

– తల్లి ఎవరి స్థానాన్నయినా భర్తీ చేయగలదు కానీ అమ్మ స్థానాన్ని భర్తీ చేయడం అసాధ్యం.

– అమ్మకు నిర్వచనం అమ్మ. అమ్మకు ప్రతీక అమ్మ. అమ్మ ఒడిలో బ్రహ్మ సైతం ఆటలాడిన వాడే.

– అమ్మ ఆకాశం. అమ్మ ధరణి. అమ్మ చిన్మయ స్వరూపం. అమ్మ ఆనంద నందనవనం. అమ్మ ప్రేమ అనంతం.

అమ్మ సన్నిధి ఎల్లలు లేని సంతోషాల పెన్నిధి.

– రెండు బీజాక్షరాలు కలిసి అమ్మ పదం ప్రభవించింది. అణువులో దాగిన శక్తి అమ్మ స్వరూపమే.

– బ్రహ్మాండంగా ఎదిగిన శక్తి అమ్మే. పరీక్షించబోయి బోల్తా పడిన సృష్టి, స్థితి, లయ కారకులైన త్రి-మూర్తులు.

– అమ్మతనాన్ని కమ్మగా అనసూయమాత రూపంలో అనుభవించిన వారే అమ్మ తర్వాత మరో ముగ్గురు మాతలు ఉన్నారు 1. భూమాత 2. దేశమాత 3. గోమాత

– అమ్మ వేదం సుస్వరనాదం. అమ్మ దిక్పాలకులకు తలదన్నే దిక్సూచి. అమ్మ మహాసముద్రంలో తీరానికి చేరుకునే ఒంటరినావ.



– అమ్మ జగత్తు, అమ్మ ప్రకృతి, విశ్వ పాలనా, పోషణ చూసే దివ్యమైన ప్రతినిధి. అమ్మ పరబ్ర-హ్మ స్వరూపం. ఆమె రుణం ఎన్నటికీ తీర్చుకో-లేవు అంటుంది వేదం. అమ్మను శక్తి స్వరూపిణిగా వర్ణించింది ఋగ్వేదం.

– అన్నం పెట్టే అన్నపూర్ణ తత్వాన్ని విశ్వమాత అయిన పార్వతికే విడిచి పెట్టేశాడు` శివుడు

– అమ్మ దగ్గర సేదతీరినట్టుగా మరెక్కడా కుదరదు. అమ్మ అనే పదంలోనే అంతులేని సౌందర్యం ఉంది. అందుకే ఆది శంకరులు ''సౌందర్యలహరి'' పేరుతో అమ్మ శక్తి యుక్తులను అక్షర బద్ధం చేశారు.

– అమ్మ అంటే ఓ అనుభూతి, ఓ ఆప్యాయత, ఓ ఆత్మీయత, మాధుర్యంలోని అమ్మ లాలిపాటకు

మించింది ఏముంది? ఏ సంగీత విద్వాంసుడు అమ్మలా ప్రేమగా ఆలపించి నిద్రపుచ్చగలడు.

— గర్భంలో గుడికట్టి `రక్తంతో అభిషేకించి తన పేగు బంధాన్నే పూల మాలగా మార్చి నవ మాసములు కడుపులో పెట్టుకుని పూజించి కాపాడే దేవతయే తల్లి.

— సృష్టికి ప్రతి సృష్టినిచ్చి, సమాజానికి పరిచయం చేసి, నడక నేర్పి, నడవడిక నేర్పి పిల్లల భవితకు బంగారు బాటలు వేసిన ఓ మాతృమూర్తి— గుడి లేని దైవం అమ్మ, కల్మషం లేని ప్రేమ అమ్మ, అమృతంలాంటి తియ్యని పలుకు అమ్మ. నా గుండె పలికే ప్రతి మాట అమ్మ.

— సృష్టికి జీవం పోసినది రెండు అక్షరాల ప్రేమ అమ్మ ` నీ గర్భ గుడిలో పురుడు పోసుకున్న-దే మానవ చిరునామా `సకల చరాచరా జీవితాలలో కొలువుదీరినది అమ్మ `నీ చనుబాలతో అనురాగం పంచే కమ్మదనం నీ జన్మ గుణం— సృష్టిలో కరగనిది, తరగనిది, మరెందులోను కని-పించనిది, భూమి కన్నా విశాలమైనది, చందమామ కన్నా చల్లనైనది, సూర్యుని కన్నా ప్రకాశవంత-మైనది, ఆప్యాయత అనురాగాల గొప్ప నిధి. అదియే తల్లి ప్రేమ.

దీనిని ఏ సిరితోనైనా కొనగలనా!

— అమ్మ లేకపోతే జననం లేదు. అమ్మ లేకపోతే గమనం లేదు. అమ్మ లేకపోతే ఈ సృష్టిలో జీవం లేదు.అమ్మ లేకపోతే ఈ సృష్టే లేదు.

— మనకు ప్రాణం పోసి మన సంతోషంలో తన సంతోషాన్ని వెతుక్కుంటూ మనకు వెన్నెంటే నడిచి వెలకట్టలేని ప్రేమకు నిదర్శనంగా నిలిపేది అమ్మ.

— అమితమైన ప్రేమ అమ్మ, అంతులేని ప్రేమ అమ్మ, అలూపెరగని ఓర్పు అమ్మ, అద్భుతమైన ప్రేమ అమ్మ, అపూరూపమైన కావ్యం అమ్మ. అరుదైన రూపం అమ్మ, అన్నింటికీ మూలం అమ్మ.

— అమ్మ ఒక గురువు, అమ్మ గొప్ప స్నేహితురాలు, దేవుడిచ్చిన ధైర్యం, సహజ కవచ రక్షణ కవచం.

— మనం ఏడుస్తున్నప్పుడు అమ్మ సంతోషించే క్షణం ఎదైనా ఉందంటే అది మనం పుట్టిన క్షణం మాత్రమే— మన ప్రాచీన కవి పండితులు అమ్మ గొప్పతనాన్ని ఆయా సందర్భాలలో వేనోళ్ళ పొగిడారు.

సర్వ తీర్థమయీ మాతా: సర్వ దేవమయి పితా:
మాతరం పితరం తస్మాత్ సర్వయత్నేన పూజ్యత్పూజ్యతే॥

అమ్మే సర్వ పుణ్యతీర్థాలకూ ప్రతీక. నాన్న సకల దేవతల అవతార రూపం. కనుక జన్మనిచ్చిన తల్లి-దండ్రులను ప్రాణప్రదంగా పూజించుకోవాలన్నది ఈ శ్లోక భావం.

నాస్తి మాతృ సమాఛాయా నాస్తి మాతృ సమాగతి:
నాస్తి మాతృ సమంత్రాణం నాస్తి మాతృ సమాప్రాపా॥

అమ్మను మించిన నీడ ఎక్కడా లేదు. అమ్మను మించిన రక్షణ మరొకటి దొరకదు. అమ్మకంటే ఆదరించినవారు, జవజీవాలు ఇచ్చేవారు, ఈ లోకంలో ఇంకొకరు ఉండరు.

మాతృ దినోత్సవ శుభాకాంక్షలతో

# తొంభైలు దాటి

## ఎలక్ట్రాన్



చలపతిరావు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నత పాఠశాలలు నడుపుతున్న సమజ్ఞాన విద్యా సంస్థ నిర్వహించిన అంతర్వీక్షణలో ప్రథమ స్థానంలో నిలిచి ఎంపిక కాబడ్డాడు. చేరిన తర్వాత సమజ్ఞాన సంస్థ యాజమాన్యం తమ సంస్థ తాలూకు ఆశయాల్నీ, నియమాల్ని, పాలనా విధానాల్నీ, సంబంధిత సమస్యాపరిష్కార రీతులను వివరిస్తూ ఓ నాలుగు రోజులపాటు ఎంపిక అయిన ఆరుగురికీ పరిచయ శిక్షణా తరగతులు నిర్వహించింది. ఆ ఆరుగుర్నీ వేర్వేరు జిల్లా ముఖ్యపట్టణాలలో ఉన్న వారి ఉన్నత పాఠశాలలకు బదిలీ చేసింది. చలపతిరావు అధికవిద్యా సంపన్నుడు. ఆంగ్లంలో, తెలుగులో, హిందీలో అనర్గళంగా మాట్లాడగల మంచి వక్త. అందుకని వారి సంస్థకు ఆయువుపట్టైన గంపలపాడు ఉన్నత పాఠశాలకు నేరుగా ప్రధానోపాధ్యాయుడిగా నియమించారు. పూర్వపు ప్రధానోపాధ్యాయుడు మంగపతి శర్మ అప్పటికి పదవీ విరమణ చేసి వారం రోజులైంది. సంస్థ అతిథిగృహంలో దిగిన చలపతిరావు తనకు రైల్వే స్టేషన్లో స్వాగతం పలికిన పాలనా విభాగపు రామశర్మని తోడుతీసుకొని మంగపతిశర్మగారింటికి వెళ్ళి సగౌరవంగా పలకరించి, పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకొన్నాడు. తరువాత సరస్వతీ స్వరూపిణి అయిన గ్రామదేవత దర్శనం చేసుకొని, ఆ సోమవారంనాడు ప్రధానోపాధ్యాయుడిగా పదవి చేబట్టాడు. అప్పటికి ప్రభుత్వ రాష్ట్రసమితి నిర్వహించిన పదోతరగతి, పన్నెండవ తరగతి పరీక్షలు జరిగి, ఫలితాలు ప్రకటించబడడం, 12వ తరగతికి మొదటి సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేసుకొని 120 మందిని చేర్చుకోవడం జరిగింది. ఇక క్లాసులు వచ్చే సోమవారం నుంచి జరిగిపోవాలి.

"శర్మగారూ, మన పాఠశాల వచ్చే సోమవారం నుంచి తెరవబబడ్తోంది కదా, ఉపాయధ్యాయులందరూ ఊరిలో ఉన్నారా? తరగతి గదుల్లో బ్లాక్ బోర్డులు సవ్యంగా ఉన్నాయా? తరగతుల హాజరీ పుస్తకాలు, ఉపాధ్యాయులకీ, విద్యార్థులకీ దిన నవారీ కాలపట్టికలు సిద్ధంగా ఉన్నాయా"? చలపతిరావు అడిగాడు.

"ఉపాధ్యాయులు ఒకరిద్దరు మట్టుకు తప్ప అందరూ ఊళ్ళోనే ఉన్నట్టనుకోవాలి. ఉన్నవాళ్ళు రేపు వచ్చి మిమ్మల్ని కలుసుకోవాలనుకొంటున్నారు. మిగిలిన వివరాలన్నీ మీ డెస్క్ టాప్ కంప్యూటర్లో పొందుపరిచాం. మీరు ప్రధానోపాధ్యాయుడిగా ఏ క్లాసులు తీసుకొంటారో మాకు తెలియదు. అందుకని హెచ్చు తరగతుల వారి కాలపట్టికలు మార్చవలసిన అవసరం ఉంది సర్! 5వ తరగతి నుంచి పన్నెండు వరకు మూడేసి కక్ష్యలున్నాయి. స్కూలు చాలా పెద్దది. ఈ పాఠశాల దినసరి నివేదికల్ని రెండు రోజులకోసారి యాజమాన్యానికి పంపించాలి. ఆ పని బాధ్యత నాది. ఆ వివరాలు మీ కంప్యూటర్ కి కూడా పంపబడ్డాయి. కంప్యూటర్ పాస్ వర్డ్ సమజ్ఞాన 981. ఈ ఊరి పాఠశాల ప్రారంభం నుంచీ అదే పాస్ వర్డ్. మీరు ఆ పాస్ వర్డ్ ని కావాలంటే మార్చుకోవచ్చు కానీ, సంస్థ యజమాని కాళేశ్వర రావుగారి అనుమతి తీసుకోవాలి."

"మీరిటువైపోసారి వచ్చి కంప్యూటర్లో పొందుపరచిన విషయ క్రమణిక ఓసారి చూపించండి." రామశర్మ చలపతిరావు పక్కకు



వచ్చి డెస్క్ టాప్ ఆన్ చేశాడు. తర్వాత విషయ క్రమణికలు, తత్సంబంధమైన పట్టికలు చూపించాడు. తిరిగి పోయి ఎదుటి కుర్చీలో కూర్చున్నాడు. చలపతిరావు ముందస్తుగా పన్నెండో తరగతి A కక్ష్య విద్యార్థినీ విద్యార్థుల పేర్లు చూశాడు.

“12వ తరగతి మొదటి సంవత్సరం పూర్తిచేసి, పాసయి రెండవ సంవత్సరంలో అడుగు బెట్టిన మొత్తం విద్యార్థులు 120 మంది. నలభైమంది చొప్పున A,B,C అని మూడు కక్ష్యలుగా విభజన చేశారు. A కక్ష్య హాజరీ పుస్తకంలో సంఖ్యాపరంగా ఆంగ్లంలో రాసిన నలభై పేర్లూ నామ ప్రథమాక్షర పరంగా లేక అస్తవ్యస్తంగా ఉన్నాయి. మొదటి పేరు సుబ్బారావు. రెండో పేరు బసవ రాజు. మూడో పేరు పాపారాయుడు. ఇదే విధానం B,C కక్ష్యలలో కనబడింది. ఏమిటిలా?” చలపతిరావు ఆశ్చర్యంగా అడిగాడు.

“ఇవే కాదు సర్! ఈ విధానం 5వ తరగతినుండి అన్నితరగతుల హాజరీ పుస్తకాలలోనూ అమలుపర్చ బడింది. వచ్చిన మార్కుల శాతం బట్టి ఈ విభజన చేయబడింది. సమజ్ఞాన విద్యాసంస్థల ఆరంభంనుంచి ఇదే ప్రాతిపదికన కక్ష్యల విభజన జరుగుతోంది.”

“ ఈ సంగతి మాకు యాజమాన్యం చెప్పలేదు! దాచి ఉంచింది. సరే! ఈ రోజునుంచి మన ఈ విద్యాలయంలో కొన్ని విషయాలు నేను చెప్పిన ప్రాతిపదికల పద్ధతిలో జరుగుతాయి. మీ విభాగంలో ఎంతమంది ఉన్నారు? అందరూ ఉన్నాట్టే కదా?”

“నాతో కలిపి పదిమంది ఉన్నాం సర్. మా పాలన విభాగానికి పాఠశాల సెలవులు ఉండవు కదా? అందులోనూ స్కూలు తెరిచే రోజులు కాబట్టి మాకు చేతి నిండా పని ఉంటుంది.”

“అయితే ఓ పని చేయండి. 5వ తరగతినుంచి ఆఖరి తరగతి వరకూ విద్యార్థుల పేర్లన్నిఆంగ్లంలో ఆల్ఫాబెటికల్ ఆర్డర్ లో ఉంచి, పూర్తి ఇంటిపేర్లు చివరన జోడించి వరస క్రమంలో సెక్షన్ కి నలభైమంది చొప్పున విభజించండి. కంప్యూటర్లో నిక్షిప్తం చేశారు కదా? ఈ మార్పులు ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేసి, అచ్చుప్రతిలు తియ్యండి. క్లాసులవారీ హాజరీ పుస్తకాలలోనూ, తదనుగుణంగా ప్రతి తరగతి కక్ష్యల గదుల తలుపులమీదా అతికించండి. స్కూలు తెరవడానికి ఇంక వారం రోజులే ఉంది కాబట్టి ముందస్తుగా ఈ పనికి ప్రాథాన్యత ఇవ్వండి. సోమవారం ఉదయం పాఠశాల ప్రాంగణంలో అందరు విద్యార్థినీ, విద్యార్థులను, ఉపా-

ధ్యాయినీ ఉపాధ్యాయుల్ని సమా-కూడమని నోటీసు బోర్డులో పెద్ద అక్షరాలతో వ్రాయండి." రామశర్మ ఆ పనులన్నీ మరు-చటిరోజు సాయంత్రానికల్లా చే-యించేశాడు. ఉదయం పూట వచ్చి కలిసిన చాలామంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయు-లందరినీ గౌరవంగా పలకరిం-చి, వారివారి వివరాలను సూ-క్ష్మంగా తెలుసుకొని తన్ను, తాను పరిచయం చేసుకొన్నా-డు. అందరికీ టీ తెప్పించాడు. సోమవారం ప్రాంగణ సమావేశం గురించి తెలియజేశాడు తప్ప, ఇతర వివరాలేమీ చెప్పలేదు. ఆ సోమవారం రానే వచ్చింది. విద్యార్థులు బారులు తీరి నిల-బడ్డారు. ఉపాధ్యాయినీ, ఉపా-ధ్యాయులు, పాలనాశాఖ ఉద్యో-గులూ జెండా స్తంభానికి చెరో పక్కనా నిలబడ్డారు. చలపతిరావు 5 వ తరగతిలోని ఒక అమ్మాయి-నీ, అబ్బాయినీ పిలిచి జాతీయ-పతాకాన్ని, సమజ్ఞాన విద్యాసం-స్థ పతాకాన్ని ఆవిష్కరింపజేసి జాతీయగీతాన్ని పాడించాడు. ప్రాంగణమంతా వేయి గొం-తుకలతో వంత పాడింది. తర్వాత చలపతిరావు మైకు చేబట్టి అన్నాడు. "నా పేరు చలపతి రావు. ఉపాధ్యాయ వృత్తికే కొత్త. నలిగిన దారులమ్మట కాకుండా కొత్త మార్గాలమ్మటపోయే మన-స్తత్వం నాది. జాతీయ భావన, క్రమశిక్షణ మీ విద్యాభ్యాసంలో కలిసిపోవాలి. అందుకని ప్రతి సోమవారం ఉదయం ఈ పతా-కావిష్కరణ, జాతీయగీతాలాపన, జరుగుతాయి. క్రమశిక్షణ అంటే ఏమిటో నేను వేరుగా చెప్పవల-సిన అవసరం లేదు. మీ ప్రవర్త-నలే క్రమశిక్షణకి నిర్వచనాలు. మీ కక్ష్యలు, లేదా సెక్షన్లు లేదా డివిజ-న్లు మీమీ పేర్ల ఆంగ్ల ప్రథమాక్షర క్రమంలో అంటే ఆల్ఫాబెటికల్ ఆర్డర్లో విభజించ బడ్డాయి. మీ పేర్ల జాబితాలు తరగతి గదుల తలుపులమీద అతికించబ-డ్డాయి. చూసుకుని కూర్చోండి. రోల్ కాల్ చేసే ఉపాధ్యాయులు తమవి కాని గదుల్లో కూర్చున్న వి-ద్యార్థుల్ని వారివారి గదుల్లోకి పం-పిస్తారు. వెళ్ళండి. జయమస్తు!" మొదట్లో కొంత సందడి కలిగినా, గుసగుసల అలజడి రేగినా మొదటి గంట పూర్తయ్యేసరి-కి విద్యార్థులందరూ సక్రమం-గా వారివారి గదుల్లో కూర్చో-వడం జరిగింది. ఆ రోజల్లా చలపతిరావు అన్ని తరగతి గదు-ల్లోకీ వెళ్ళి ఒక్కో గదిలో అయిదూ పది నిముషాలు గడిపాడు. పాఠాలు చెబ్తోన్న ఉపాధ్యా-యుల్ని పలకరించాడు. వారు బోధించే తీరు గమనించాడు. బుధవారం ఉదయం, రామశ-ర్మ గదిలోకి వచ్చి, "సర్! 12 వ తరగతి రెండవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన నలుగురి విద్యా-ర్థుల తల్లులు మిమ్మల్ని కలు-సుకోవడానికి వచ్చారు. లోనికి పంపమంటారా?" అన్నాడు.

"ఆహా! నిరభ్యంతరంగా లోపలికి పంపండి. టీ ఏర్పాటు చేయండి." అన్నాడు చలపతిరావు. రామ-శర్మ బయటకు వెళ్ళి వాళ్ళని తీసుకువచ్చి కుర్చీల్లో కూర్చో-బెట్టి, తనో కుర్చీ కాస్త దూరంగా లాక్కొని వెనకగా కూర్చున్నాడు. "అందరిదీ ఒకటే సమస్య అయితే ఏ ఒక్కరో చెప్పండి. కాదు వేరంటే ఒకరి తర్వాత ఒకరు చెప్పండి. సరేనా? చలపతి రావు ప్రశ్నించాడు. "మా నలుగురిదేకాక ఇంకా అరడజనుమంది దాకా ఒకటే సమస్య!" అంది ఒకామె. "సరే! నాకు సమయం కలి-సొస్తుంది, చెప్పండి," అన్నాడు చలపతి రావు. "మా అబ్బాయిలకీ, అమ్మా-యిలకీ అయిదో తరగతి నుంచీ అన్నిపరీక్షల్లోనూ 90 శాతందాటి మార్కులు వస్తు-న్నాయి. వాళ్ళనెప్పుడూ ఎ సెక్షన్ లోనే వేస్తూ వచ్చారు. వాళ్లని-ప్పుడు సి సెక్షన్ లో పడేశారు. యిది చాలా అన్యాయం." "ఎందుకని?" చలపతిరావు అమాయకంగా ప్రశ్నించాడు. వారు సమాధానం చెప్పేలో-గా ఓ కుర్రవాడు పెద్ద థర్మోస్ లో టీ తీసుకువచ్చి, కాగితపు గ్లాసుల్లో పోసి అందించాడు.

"ముందస్తుగా దయచేసి టీ తాగండి. లేకపోతే చల్లారి పోతుంది. ఆ తర్వాత మీ సమ-స్యగురించి చెప్పొచ్చు,"అన్నాడు చలపతిరావు. ఏ కళనున్నారోకాని వారందరూ మౌనంగా టీ తాగారు. "C సెక్షన్ లోని వారందరూ 50 కి 90 కి మధ్యన మార్కు-లొచ్చినవారు. దానితో మా కు-

త్రాళ్లందరిలోనూ పోటీ తత్త్వం ముగిసిపోతుంది. వాళ్ళు ఈజీ మనస్తత్వానికి దిగజారిపోతారు. చదువు మీద అశ్రద్ధ కలిగి మార్కులు పడిపోతాయి."

"యిప్పుడు ప్రతి సెక్షన్ లోనూ మీలాంటి పరిస్థితే. 90లు దాటిమార్కులొచ్చిన వారిప్పుడు అన్ని తరగతుల అన్ని సెక్షన్లలోనూ ఉన్నారు! సమజ్ఞాన స్కూలు పేరుకు తగ్గట్టుగానే ఉంటుంది కదా? తరగతి అన్ని సెక్షన్ల సగటు దరిదాపులుగా ఒకేలా ఉండడం మూలాన తరగతి సగటు, స్కూలు సగటు కూడా దరిదాపుల్లో సమంగానే ఉంటాయి. తరగతి గదులు సమతుల్యతతో ఉంటాయి. తొంభైలు దాటినవారందరిని ఒకే సెక్షన్ లో పడేసినా మొత్తం అంతిమ సగటు ఒకేలా ఉంటుంది. ఇందులో నేను చేసిన కానిపనేమిటి?"

"మీకు సవ్యమైన పనే కావొచ్చు, కానీ మా పిల్లల భవిష్యత్తుకి హాని కలిగిస్తుంది."

"మీ అమ్మాయి లేక అబ్బాయి పేరు?"

"శ్యామల దమనం. పన్నెండవతరగతి మొదటి సంవత్సరంలో 99.0 శాతం మార్కులొచ్చాయి.“

"మా అబ్బాయి పేరు శేఖర్ మరువం. 99,5 శాతం మార్కులు!" మరొకామె అంది.

"మావాడు సుబ్బరాజు సీసాల 98.5 శాతం "..." మా అమ్మాయి తారారమణి బంగారు 97.8 శాతం." మిగిలిన యిద్దరూ కూడా వాళ్ళ పిల్లల పేర్లు చెప్పేశారు.

చలపతిరావు వేళ్ళు కంప్యూటర్ మీటల్ని నొక్కుతూనే ఉన్నాయి.

"మీ పిల్లలకి తొంభైలు దాటి మార్కులు రావడం నూటికి నూరు పాళ్లూ నిజం."

"మేము లేని గొప్పలు చెప్పుకోడానికి రాలేదు."

"తక్కువ మార్కులు వచ్చినవారి మధ్యలో కూర్చుంటే మీ కుర్రవాళ్లకి మార్కులు తగ్గిపోతాయని భయపడడం తగని ఆలోచన. తక్కవ మార్కులు వచ్చిన వారందరూ చెడ్డవారూ కాదు, అల్పజ్ఞానులనీ కాదు. అలాగే మంచి మార్కులు వచ్చిన వాళ్ళందరూ మంచివారూ కాదు, అనుకొన్నంత మేధావులూ కాదు. కానీ ఎక్కువ మార్కులు వచ్చేవారిని చూసి, తక్కువ మార్కులు వచ్చిన వారు స్ఫూర్తి చెందడానికి అవకాశం పెరుగుతుంది. పలుకారణాలవల్ల అర్థం కానివాటిని మరోసారి మేష్టర్లనడిగి తెలుసుకోవడానికి భయపడే విద్యార్థులు చాలామంది తెలివి గల విద్యార్థులనడిగి తెలుసుకొంటారు. మీ పిల్లలపట్ల గౌరవం కలుగుతుంది. ఏభైలు వచ్చేవారికి డెభైలు రావొచ్చు కానీ తొంభైలు దాటి వచ్చేవారు అరవైలకి పడిపోరు. మరో సంగతి. తొంభైలు దాటి మార్కులు వచ్చే వాళ్ళందరూ ఒకే సెక్షన్ లో ఉంటే వారిలో సంఘీభావముండదు. దశాంక స్థానంలో పక్కవాడికి రెండు పాయింట్లు ఎక్కువ వస్తే తలక్రిందులైపోతారు. ఆటపాటలకి దూరమై విద్యార్థి దశని దుర్భరం చేసుకొంటారు."

"మీ నీతిబోధలు వినడానికి రాలేదు. ఇలా ఉన్నట్టుండి ఇన్నేళ్లగా వస్తున్నపాత తీరు మారిస్తే మా కుర్రవాళ్లని స్కూలు మార్పించి అగ్రజ్ఞాన పాఠశాలలో చేర్పిస్తాం."

"నిరభ్యంతరంగా చేర్పించండి. రామశర్మగారూ వీరిని తీసుకుపోయి పాఠశాల విడుదల అభ్యర్థన పత్రాలమీద సంతకాలు పెట్టించి, ఈ నలుగురి పిల్లలకి ట్రాన్స్ఫర్ సర్టిఫికట్లు తయారు చేసి తీసుకురండి. సంతకాలు చేస్తాను. వెంటనే వారికి అందించి సంతకాలు తీసుకొని వీడ్కోలు చెప్పండి. ఇక మీరందరూ రామశర్మగారి వెనక వెళ్లొచ్చు."

వాళ్ళు నలుగురూ తెల్లబోయిన మొహాలతో లేచారు. రామశర్మ వెంట బయటకు వెళ్లారు. రెండు నిముషాలలో రామశర్మ నవ్వు మొహంతో వచ్చి,"వాళ్ళు వెళ్ళిపోయారు సర్! అయితే ఒక్క అనుమానం సర్! ఈ మీ నిర్ణయం యాజమాన్యం ఒప్పుకోదేమో?"

"'నేటి విద్యారంగంలో తీసుకురావాల్సిన మార్పులు' అనే విషయం మీద సిద్ధాంత వ్యాసం వ్రాసి డాక్టరేట్ సంపాదించాను. దాని ఆధారంగానే నేను ప్రథముడిగా ఎంపిక కాబడి ఇక్కడికొచ్చి పడ్డాను. ఈ రోజు జరిగిన ఉదంతం గురించి, నేను తీసుకొన్న నిర్ణయం తాలూకు ఫలితం గురించి, ఇంకోగంటలో రిపోర్టు పంపిస్తాను. చూద్దాం ఏమౌతుందో?" అన్నాడు చలపతిరావు నవ్వుతూ.

* * *

# మన తెలుగు భాష



తుమ్మూరి రాంమోహనరావు

తెలుగు భాషకు అక్షరాలు యాభై ఆరు, అని చిన్నప్పుడు నేర్చుకున్న మాట తరచి చూస్తే ఏవీ యాభై ఆరు కనిపించడం లేదేమిటి ఇప్పుడు అని సందేహం కలిగింది. ఇంక లోతుకు వెళ్లి చూస్తే మన కంటే ఇంకా చెప్పాలంటే చాలా భారతీయ భాషలకంటే ముందు పుట్టిన సంస్కృత భాష వర్ణమాలలో కేవలం ఏభై అక్షరాలే కనుపించాయి అరే, మన తెలుగులో పదహారు అక్షరాలు ఎందుకు ఎక్కువ ఉన్నాయి అవి ఏమిటి అన్న ఆసక్తి కలిగింది.

— మరిప్పుడు సంస్కృత వర్ణమాల, తెలుగు వర్ణమాల పరిశీలించి చూద్దాం.

సంస్కృత వర్ణమాల
తెలుగు వర్ణమాల

అచ్చులు - 16

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ

ఉభయాక్షరములు - 3

ం (సున్న) ఁ (అరసున్న) ః (విసర్గ)

హల్లులు - 37

క ఖ గ ఘ ఙ

చ ఛ జ ఝ ఞ

ట ఠ డ ఢ ణ

త థ ద ధ న

ప ఫ బ భ మ

య ర ల వ శ

స హ ళ క్ష

ఇవి గాక ఱ, చ*,జ*

ఇలా తెలుగు భాషకు 56 అక్షరాలు. ఇందులో ఌ ,ౡ, చ*,జ* లు ప్రస్తుతం ఉపయేగించుట లేదు. అలాగే అరసున్న వాడటం లేదు. ఋ కొందరు ఉపయోగిస్తున్నారు , కొందరు ఉపయోగించడం లేదు. ఉపయోగించక పోయినా తెలిసి ఉండాలి. ఏపైనా పాతకాలం పుస్తకాలు చదవవలసి వస్తే పై అక్షరాలన్నింటిని ఉపయోగించటం గమనిస్తాము.

అచ్చులను సంజ్ఞలు అని కూడా అంటారు. అసలైతే హల్లు రూపం క్,గ్,చ్,జ్ అని ఉంటుంది దానికి అచ్చు కలిసి నప్పుడు క్+అ= క అవుతుంది. క్+ఆ=కా అవుతుంది.

క్ కు అ కలిసినప్పుడు 'క' రాస్తాము అ కు సంకేతంగా తలకట్టు అక్షరం పైన వస్తుంది ఒక్కో అచ్చుకు ఒక్కో సంకేతం ఉంటుంది




వీటినే గుణింతాలు అంటారు

— — — — — — -

మరిప్పుడు సంస్కృత వర్ణ-మాల, తెలుగు వర్ణ-మాల పరిశీలించి చూద్దాం. సంస్కృత వర్ణమాల

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ
ౡ ఏ ఐ ఓ ఔ అం అః

క ఖ గ ఘ ఙ
చ ఛ జ ఝ ఞ
ట ఠ డ ఢ ణ
త థ ద ధ న
ప ఫ బ భ మ
య ర ల వ
శ ష స హ ళ


ఇలా తెలుగు భాషకు 56 అక్షరాలు. ఇందులో ఌ ,ౡ, చ*,జ* లు ప్రస్తుతం ఉపయేగించుట లేదు. అలాగే అరసున్న వాడటం లేదు. ఋ కొందరు ఉపయోగిస్తున్నారు , కొందరు ఉపయోగించడం లేదు. ఉపయోగించకపోయినా తెలిసి ఉండాలి. ఏవైనా పాతకాలం పుస్తకాలు చదవవలసి వస్తే పై అక్షరాలన్నింటిని ఉపయోగించటం గమనిస్తాము. అచ్చులను సంజ్ఞలు అని కూడా అంటారు.

(సశేషం)

అ స లై తే హ ల్లు రూపం క్, గ్, చ్, జ్ అని ఉంటుంది దానికి అచ్చు కలిసి నప్పుడు క్+అ= క అవుతుంది. క్+ఆ=కా అ వు తు ం ది . క్ కు అ కలిసినప్పుడు 'క' రాస్తాము అ కు సంకేతంగా తలకట్టు అక్షరం పైన వస్తుంది ఒక్కో అచ్చుకు ఒక్కో సంకేతం ఉంటుంది వీటినే గుణింతాలు అంటారు .అక్షరాల సముదాయం పదాల సముదాయం వాక్యం. ఇలా మనంవమాట్లాడే మాటల వెనుక మన తెలుగు వ్యాకరణం దాగి ఉంది.

(సశేషం)

# గళ్ళ నుడికట్టు



## ఆధారాలు - అడ్డం

1) దీపావళి అవగానే వచ్చేది
6) మిడత
9) వీడు ఎలాంటి బుల్లెట్టు ?
12) ఆకాశము, అట్నుంచి
15) మొన్న బస్సు ఇలా అంటుకుందా ?
16) హైదరాబాదులో ఇండోర్‌స్టేడియం ఉన్నచోటు
17) కారు ఎక్కే అదృష్టం
18) అటువైపు
19) దీనికోసమే కదా వ్యాపారం, అట్నుంచి
23) అలసట
24) సుఖం
26) కబురు , అట్నుంచి
27) ధనానికి అధిపతి
28) చిన్న పిల్ల , అట్నుంచి
29) పార్వతీదేవి
30) వ్యాపారం కోసం పెట్టేది , అట్నుంచి
32) కిటికీకి వేసేది
33) భోజనము
34) ఆగమనము
36) మామ భార్య
37) తటాకం
39) పల్లము
40) కోరిక, అక్షరాలు అటూఇటూ
42) ఈనగానే వచ్చే పాలతో చేసుకునేది
43) కూతురు
45) కోపగించు, అక్షరాలు అటూఇటూ
47) కాలక్షేపము
49) మారేడు ఆకు
50) ఇవి ఎనిమిది ఉంటాయట
51) ఇద్దరు పాడితే డ్యుయట్, ఒకరు పాడితే ?
53) నవ్వు, అట్నుంచి
54) క్లేశము
56) ఉత్తరాల కట్ట
57) ధనాగారము, అట్నుంచి
59) అంతా
60) నాణెమైనది , అట్నుంచి
61) తటాలున
62) కోరిక
63) పత్రము
64) ఉంగరంలో ఉండే అక్షరాలు
66) సర్వేంద్రియాణాం ... ప్రధానం
67) ఎడమ పక్కది
69) రూపం
70) చిరునగవు
74) పేరు
76) మైకము, అట్నుంచి
77) ఇది అంటే ఉలుకెందుకు ?
79) ఇచ్చేవి, ఇవి పది ఉన్నాయట, అట్నుంచి
81) అమ్మమ్మ, అట్నుంచి
82) జుట్టు ఇది పడిందా?, అట్నుంచి
83) బంధుత్వము
86) నాయకులెవ్వరూ ఇది తిప్పరట
87) న్యాయము చెప్పటానికి కూర్చున్న కూటమి
88) అలక
90) అంగవస్త్రము
91) ఇది అని చేయిజాచాలా ?
92) క్రితం సంవత్సరం
93) భార్యా పుత్రులు
96) కూటమి
97) వైపు
98) దున్నపోతు
99) మీరు పూర్తి చేస్తున్నవి
100) ప్రకాశము ( వికృతి )

## ఆధారాలు - నిలువు

1) మన్మధుడు
2) ఏదైనా ఖాళీఅయితే ఇది చేయాలి.అట్నుంచి
3) బంగారము
4) ఒక టి.వి. ఛానెల్
5) సమావేశము
6) నలుగురిలో ఒకరు పోతే
7) దేముడు
8) కాయ తొడిమ కింద ఉండేది
9) అలమేలుమంగపతి ఎప్పుడూఅనుభవించేది
10) ఉన్నవాడు
11) కొండలో తొలచిన బిలము
12) స్త్రీ, అక్షరాలు అటూఇటూ
13) ఇద్దరుంటే ఈ విధంగా పంచుకోవాలి
20) కొన్నిచోట్ల భార్యపెత్తనం, కొన్నిచోట్ల
21) అగ్నిపర్వతం బద్దలయితే వచ్చేది
22) ఆర్మీలో ఒక పదవి
23) పలకలమీద రాయటానికి వాడేవి
24) కాళిదాసుకి ఆశ్రయమిచ్చిన రాజు
25) తిరుపతి వెళ్ళొస్తే దీనితో దర్శనమిస్తారు
27)బెల్లం చేయటానికి వాడే పంట
29) మన దేశానికి ఉత్తరాన ఉన్నవి
31) పెనం మీద వేసేది, అట్నుంచి
33) స్నేహము
35) నయనములలో
38) దెబ్బ, అట్నుంచి
40) కార్తీకమాసం వచ్చిందంటే ప్రతి ఆదివారం....
41) వేచియుండే బంటు, అక్షరాలు అటూఇటూ
44) చిరునవ్వు
46) భార్య
48) ఎదురు
49) రంధ్రము
51) మెట్టు
52) ఎండాకాలం తరవాత వచ్చేది
54) బాగా కోపం వస్తే తలకెక్కేది ?
55) కలిగినది
56) మోసము
58) ఒక పండు
61) దీపావళికి కాల్చేవి
63) సంతోషం
65) ఘన వాయు పదార్థాల మధ్య ?
66) పరిహాసము
68) ఉత్తర దక్షిణ అమెరికాల మధ్య ఉన్న కాలువ
69) మొదలు
71) సీతమ్మ వాకిట్లో ........
72) విజయనగరం పైడితల్లమ్మ ఉత్సవం
73) కాదు
75) తృప్తిగా
77) సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ బిరుదు
80) ఒ త్తిడి
83) గడువులు
86) గొప్పతనము
87) ఉత్సవము
88) మర్కటములు
89) మాటాడు
90) కరము
94) కూతురు
95) అని

## ఏప్రిల్ నెల గళ్ళనుడి కట్టు సమాధానాలు

| | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| తా | పే | శ్వ | రం | | | వు | తు | ర | | దు | శ్వా | లు | వ | | అ | చ | ల | ము |
| బే | లు | | భ | లే | మం | చి | | తు | | | | ఖ | రం | | | లు | క | రా |
| లు | డు | గు | | ప | | యు | గ | డు | | శి | లా | శా | స | నం | | వ | | డు |
| | | వృ | | నం | దో | రా | జా | భ | వి | వృ | తి | | | త | ఋ | రా | పో | |
| చ | కీ | లా | | | ర | | రో | | నూ | రి | | | నా | ప | రా | యి | | ము |
| లి | రా | | అ | వ | గా | న | హ | | త | కం | స్నా | | లు | | ల | | ప | ని |
| వి | | ము | ర | గ | | బా | ణం | | న | | | చెం | గ | లు | న | లు | | గా |
| డి | ము | క్కు | చి | | వా | | | | ము | అ | గ | త | వ | | | మూ | లి | క |
| | | పు | | కొం | డ | మీ | ది | | | ఖ్యం | | | | డు | రే | మా | | |
| అ | వ | డ | | డ | | సే | తు | వు | | త | ని | గ | | బి | | | రు | ఏ |
| ట | | క | ల | ము | | వ | | | ఒ | ర | | ను | ఖా | లు | ద | క్కు | నో | య్ |
| ప | | | అ | చ్చు | లు | | మ | మే | క | ము | | డు | కీ | | గ్గ | బొ | | |
| ట్టు | త | లో | | | క్క | గు | | క | టి | | న్ని | పి | | | లు | | | రే |
| | ల | భం | ను | | ల | రు | మ | పా | | కో | కొ | ళ్ల | లు | | | బా | బా | యి |
| | స | | దా | ని | మ్మ | గిం | జ | లు | | కె | | | | బు | డి | బు | డి | |
| క | రి | ల | మ | లు | అ | | | | | త్తు | | ని | | రి | | | స | మ్మె |
| | అ | | రా | వు | | బా | వి | | అం | కె | ల | గా | ర | డీ | | | | స |
| గో | దా | ము | | | వి | రు | వు | | | ళ్ళం | | రిం | | | కా | | పా | ట |
| త | యం | ని | | | తా | వ | ల | చి | న | ది | | వు | చ్చు | నం | కా | య | లు | |


మండి
నుంచి
కంగనా రనౌత్
పోటీ


అమరావతి నుంచి
నవనీత్ కౌర్
పోటీ

RNI No. TELTEL/2011/39497 MAY 2024 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication:1st May Date of Posting:8th May



# ఎ.పి. లో
# ఎవరిది విజయం??



Published, Edited and Printed by T Shanti at Flat No. 504, Tower A06, Rajiv Sahabhavana Nagole-Bandlaguda, Hyderabad-500068. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Planographers, 5-8-300, Chirag Ali Lane, Abids, Hyderabad-500001.